



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 126 | ది. 19-8-2026 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 126 | Date : 19-8-2026 | Wednesday | Pages : 8 | Rs.1/- |


# జయహో బీసీ..

● బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లపై కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం ● గ్రామీణ స్థానిక సంస్థల్లో 34, పట్టణ స్థానిక సంస్థల్లో 33.33 శాతం రిజర్వేషన్లు ● నిబంధనలకు అనుగుణంగా బీసీ రిజర్వేషన్ల పెంపుపై నిర్ణయం ● బీసీ రిజర్వేషన్ల కోసమే ప్రత్యేకంగా కేబినెట్ సమావేశం ● 28 జిల్లాలకూ జెడ్పీలు ఏర్పాటు-మేయర్, చైర్మన్లకు ఇకపై ప్రత్యక్ష ఎన్నికలు ● పంచాయతీ నుంచి పార్లమెంట్ దాకా బీసీలకు వెన్నుదన్నుగా.. ● బీసీల్లో లెజండరీ నాయకత్వాన్ని అందించింది టీడీపీనే ● స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు ఘనత మాదే ● గత ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీ నాయకత్వానికి తీరని ద్రోహం చేసింది ● బీసీ రిజర్వేషన్ల పెంపుపై కేబినెట్ నిర్ణయాన్ని హర్షాతిరేకాల మధ్య సభలో ప్రకటించిన ముఖ్యమంత్రి



**అమరావతి,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** జయహో బీసీ... అంటూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ దద్దరిల్లింది. సభ్యుల హర్షాతిరేకాల మధ్య స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై కేబినెట్ నిర్ణయాన్ని మంగళవారం జరిగిన రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. కూటమి ప్రభుత్వం సామాజిక న్యాయానికి...బీసీ సాధికారతకు కట్టుబడి ఉందని అసెంబ్లీ సాక్షిగా స్పష్టం చేశారు. పంచాయతీ నుంచి పార్లమెంట్ దాకా సామాజిక న్యాయమే అజెండా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి వెల్లడించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు తొలిసారిగా రిజర్వేషన్‌లను వర్తింప చేస్తూ ఎన్టీఆర్ నాడు తీసుకున్న నిర్ణయం మొదలుకుని ఇప్పటి వరకు జరిగిన పరిణామాలను సీఎం చంద్రబాబు సభలో వివరించారు. నిబంధనలకు అనుగుణంగా.. అన్ని పరిమితులకు లోబడి స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్ల పెంపుపై కేబినెట్ లో నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంత స్థానిక సంస్థల్లో 34 శాతం, పట్టణ స్థానిక ప్రాంత సంస్థల్లో 33.33 శాతం మేర రిజర్వేషన్‌లను బీసీ వర్గాలకు వర్తింప చేయనున్నట్టు అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఉమ్మడి రాష్ట్రానికి తొలిసారి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేసిన పంచాయతీరాజ్ చట్ట ప్రకారం రిజర్వేషన్ల పెంపును అమలు చేస్తున్నట్టు తెలిపారు. 1995, 2001, 2006, 2013 సంవత్సరాల్లో 34 శాతం రిజర్వేషన్‌లతోనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించినట్టు ముఖ్యమంత్రి సభకు గుర్తు చేశారు. సామాజిక న్యాయం అజెండాతో పని చేయడం వల్లే ఎర్రన్నాయుడు, కేఈ కృష్ణమూర్తి, యనమల, దేవేందర్ గౌడ్, అయ్యన్న పాత్రుడు వంటి లెజండరీ నాయకత్వం బీసీ వర్గాల నుంచి వచ్చిందని ముఖ్యమంత్రి తెలిపారు. గత ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్‌లను 24 శాతానికి కుదించడం ద్వారా 16800 మంది స్థానిక బీసీ నేతలకు రాజకీయాల్లో అవకాశాలు దక్కలేదని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల సామాజిక, రాజకీయ, ఆర్థిక అభ్యున్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్‌లను వర్తింప చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ, ప్రత్యేక కేబినెట్ సమావేశం నిర్వహించి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల పెంపుపై కీలక నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. ఈ 34 శాతం రిజర్వేషన్ ప్రతిపాదనను శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించాలని ముఖ్యమంత్రి కోరారు.

**స్థిరమైన పాలన కోసమే పట్టణ స్థానిక సంస్థల్లో ప్రత్యక్ష ఎన్నికలు..** ఆయారాం.. గయారాం అనే విధానం కాకుండా సుస్థిరమైన పాలన అందించడం కోసమే పట్టణ స్థానిక సంస్థల్లో మేయర్లు, మున్సిపల్ చైర్మన్ల ఎన్నికలను ప్రత్యక్ష ఎన్నికల ద్వారా చేపడతామని సీఎం వెల్లడించారు. ఈ మేరకు కెబినెట్లో నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. దీంతో పాటు జిల్లాల విభజన జరిగినా ప్రస్తుతం 13 జిల్లా ప్రజా పరిషత్‌లే ఉండటంతో, పరిపాలనా సౌలభ్యం కోసం రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లా ప్రజా పరిషత్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. 16వ ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన రూ. 2,300 కోట్ల గ్రామీణ గ్రాంట్లు, రూ. 1,562 కోట్ల పట్టణ గ్రాంట్లు రావాలంటే స్థానిక ఎన్నికలు నిర్వహించడం అత్యంత ఆవశ్యకమని, సరైన అభ్యర్థుల ఎంపిక ద్వారా భావి నాయకత్వాన్ని అందించాలని కూటమి నేతలను కోరారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలను గాంధీజీ స్ఫూర్తితో అభివృద్ధి చేయడానికి కూటమి అంతా కలిసి కట్టుగా పనిచేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

**ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు బీసీలే వెన్నెముక...** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను, గ్రామీణ వ్యవస్థను, వ్యవసాయాన్ని, చేతివృత్తులను నిలబెట్టింది బీసీ సమాజమేనని సీఎం కొనియాడారు. రాష్ట్రంలో 50.42 శాతం ఉన్న బీసీల శ్రమకు, చీరను నేసి అగ్గిపెట్టెలో పెట్టే అద్భుత నైపుణ్యానికి సాంకేతికతను జోడించి వారి శక్తిని ప్రపంచానికి అందిస్తామన్నారు. బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లను అత్యుత్తమంగా మార్చి విద్యకు మెరుగైన బాటలు వేస్తామన్నారు. విద్య, నైపుణ్యం, ఉపాధి, ఎంటర్‌ప్రెన్యూర్లు, రాజకీయ ప్రాతినిధ్యం ద్వారా వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కేవలం రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మాత్రమే అభివృద్ధి కాదని, ఆర్థిక అసమానతలు లేకుండా జీవన ప్రమాణాలు పెంచుతూ చివరి వ్యక్తిని ముందుకు తేవడమే అసలైన అభివృద్ధి అని చెప్పారు.

## మెగా డీఎస్సీ అద్భుతంగా నిర్వహించారు

● 16 వేల టీచర్ పోస్టులు పారదర్శకంగా భర్తీ చేశారు ● టీచర్ రిక్రూట్మెంట్ అంటే ఢిల్లీలో కోర్టులు, కేసుల చిక్కులే ● ఏపీలో మెగా డీఎస్సీ నిర్వహణ అద్భుతం అంటూ విద్యా మంత్రి నారా లోకేష్‌ను ప్రశంసించిన ఢిల్లీ మంత్రి



**అమరావతి,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా పారదర్శకంగా రాష్ట్ర ప్రభుత్వం ఒకేసారి 16వేల మంది ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టిన తీరుపై ఢిల్లీ పరిశ్రమల శాఖ మంత్రి సర్దార్ మన్‌జిందర్ సింగ్ శిర్సా విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌పై ప్రశంసలు కురిపించారు. మంగళవారం ఆయన ఆర్టీజీఎస్‌లో విద్యా, ఐటీ, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేష్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా డీఎస్సీ ద్వారా 16వేల మంది ఉపాధ్యాయులను ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ఎలా నియామకాలు చేపట్టగలిగారని ఆయన మంత్రి నారా లోకేష్‌ని ఆసక్తిగా అడిగారు. ఢిల్లీలో టీచర్ రిక్రూట్మెంట్ అంటేనే కోర్టులో కేసులు, ఫిర్యాదులు, గందరగోళాలు సృష్టించేసి దాని జోలికెళ్లాలంటే జడిపించేలా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీలో ఎలాంటి వివాదాలు లేకుండా పారదర్శకంగా టీచర్ రిక్రూట్మెంట్ పూర్తి చేసిన లోకేష్‌కు అభినందనలు తెలిపారు. దీనికి మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ తాము డీఎస్సీ ద్వారా పరీక్ష నిర్వహించి ఎక్కడా ఎలాంటి చిన్న పొరబాట్లకు తావు లేకుండా 16వేలమందికిపైగా ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టామన్నారు. దీనిపైన కూడా ప్రతిపక్ష పార్టీ చాలా ఆరోపణలు చేసి విఫలమైందన్నారు. కోర్టుల్లో సైతం వారు ఎక్కడా చిన్న అక్రమం జరిగినట్లు ఆధారాలు చూపించలేకపోయారన్నారు. త్వరలో మరో 3వేల మందికిపైగా ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టనున్నట్లు చెప్పారు. విద్యాశాఖ తనకు ఎంతో ఇష్టమైన శాఖని, విద్యాశాఖలో వినూత్న విధానాలు అమలు చేయడం ద్వారా సత్ఫలితాలు సాధిస్తున్నామన్నారు.






## జెండా మోసిన బీసీ అన్నలకు రాజకీయ అధికారం

● కూటమి ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయం ● హోంమంత్రి వంగలపూడి అనిత ● ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న మంత్రివర్గ సమావేశంలో భాగస్వామిని కావడం ఎంతో ఆనందంగా ఉంది: హోం మంత్రి అనిత



**అమరావతి,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం బీసీల రాజకీయ సాధికారతలో చారిత్రాత్మక అడుగు అని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకోవడంలో తాను కూడా భాగస్వామిని కావడం ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందని తెలిపారు. "బీసీలు కేవలం ఓటు బ్యాంకు కాదు... తెలుగుదేశం పార్టీకి, కూటమికి మొదటి నుంచి వెన్నెముక. పార్టీ కష్టకాలంలోనూ జెండాను వదలకుండా, ఎండనక--వాననక గడపగడపకూ తిరిగి పార్టీని ప్రజల్లో నిలబెట్టిన బీసీ కార్యకర్తలకు రాజకీయంగా సముచిత గౌరవం, అవకాశాలు కల్పించాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం" అని పేర్కొన్నారు. "నిన్నటి వరకు పార్టీ కోసం జెండా మోసిన సామాన్య బీసీ కార్యకర్త... రేపు అదే గ్రామంలో సర్పంచ్‌గా, ఎంపీటీసీగా, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధిగా ప్రజలకు నాయకత్వం వహించాలి. బీసీలకు అవకాశాలు కల్పించడమే కాదు... వారిని అధికారంలో భాగస్వాములను చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు గారి లక్ష్యం" అని అనిత తెలిపారు. స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న 24.15 శాతం బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచుతామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేసే దిశగా ప్రభుత్వం ముందడుగు వేయడం, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే బీసీల రాజకీయ ఎదుగుదలకు పెద్దపీట వేసిందని, స్వర్గీయ ఎన్టీఆర్ బీసీలకు రాజకీయ గుర్తింపు, అవకాశాలు కల్పిస్తే... అదే స్ఫూర్తితో సీఎం చంద్రబాబు బీసీలను నాయకత్వ స్థానాల్లో నిలబెడుతున్నారని పేర్కొన్నారు. "బీసీల సంక్షేమం అంటే కేవలం పథకాలు, ఆర్థిక సహాయం మాత్రమే కాదు. రాజకీయంగా నిర్ణయాలు తీసుకునే స్థానాల్లో వారిని కూర్చోబెట్టడమే నిజమైన సాధికారత. జెండా మోసిన చేతులకే అధికార బాధ్యతలు అప్పగించే ఈ చారిత్రాత్మక నిర్ణయంలో మంత్రివర్గ సహచరురాలిగా భాగస్వామిని కావడం నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది" అని హోంమంత్రి అనిత అన్నారు. బీసీల ఆత్మగౌరవాన్ని మరింత పెంచే ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌తో పాటు మంత్రివర్గ సహచరులకు హోంమంత్రి వంగలపూడి అనిత ధన్యవాదాలు తెలిపారు.

## చరిత్రలో బీసీలు మరిచిపోలేనిరోజు-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

● స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనపై హర్షం ● గ్రామీణ ప్రాంతాల్లో 34 శాతం, పట్టణ ప్రాంతాల్లో 33.33 శాతం అమలు ● సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కు, మంత్రి నారా లోకేశ్ కు ధన్యవాదాలు ● బీసీలకిచ్చిన మరో హామీని నిలబెట్టుకున్న కూటమి ● రిజర్వేషన్లతో బీసీలకు మరిన్ని పదవులు ● బీసీలపై కక్షగట్టిన జగన్ ● బీసీ రిజర్వేషన్లకు 10 శాతం కోత ● వైసీపీ నిర్వాకంతో 16,800 పదవులకు దూరమైన బీసీలు ● బీసీలకు రాజకీయ గుర్తింపునిచ్చిన టీడీపీ ● సీఎం చంద్రబాబు రాకతో మరోసారి మంచిరోజులు ప్రారంభం ● సంక్షేమ దన్నుతో బీసీలకు ఆర్థిక భరోసా : మంత్రి సవిత



**అమరావతి,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** 'చరిత్రలో ఈరోజు బీసీలు మరిచిపోలేని రోజు... స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది... గ్రామీణ ప్రాంతాల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు, పట్టణ ప్రాంతాల్లో 33.33 శాతం అమలు కాబోతున్నాయి...' అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత సంతోషం వ్యక్తంచేశారు. బీసీలకు ఎన్నికల ముందు ఇచ్చిన మరో హామీని నిలబెట్టుకున్నందుకు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి నారా లోకేశ్ కు ధన్యవాదాలు తెలియజేశారు స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు జగన్ ప్రభుత్వం కోత పెట్టడం వల్ల 16 వేలకు పైగా పదవులకు బీసీలు దూరమయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. వర్షాకాల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంగళవారం శాసనసభలో స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల బిల్లు చర్చ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మాత్యులు ఎస్.సవిత మాట్లాడారు. బీసీల పక్షపాత్రి ప్రభుత్వం తమదని మరోసారి రుజువైందన్నారు. బీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీని నిలబెట్టుకుంటున్నామన్నారు. స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పించాలని నిర్ణయించామ న్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 34 శాతం, పట్టణ ప్రాంతాల్లో 33.33 శాతం మేర రిజర్వేషన్లు అమలు చేయబోతున్నా మన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనపై మంత్రిమండలిలో ఆమోదించామన్నారు. అసెంబ్లీలో కూడా ఆమోదిస్తున్నామన్నారు. బీసీల అభ్యున్నతి కోసం ఆనాడు అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీలకు మొట్టమొదటిసారిగా 1994లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేశారన్నారు. ఇప్పుడు మరోసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ల కల్పనతో బీసీలకు రాజ్యాధికారంలో అవకాశం కలుగుతుందన్నారు.

## దేశభక్తికి ప్రతీక నేతాజీ సుభాష్ చంద్రబోస్




**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** రాణా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతిని కానుమోలు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సుంకర సాంబశివ రాయల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటం, ఆయన చూపిన ధైర్యసాహసాలు, దేశభక్తి, త్యాగాలను స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్య సమరంలో నేతాజీ పోషించిన కీలక పాత్రను కొనియాడారు. దేశం కోసం ఆయన చేసిన సేవలు, యువతకు ఆయన అందించిన స్ఫూర్తి చిరస్మరణీయమని పేర్కొన్నారు. నేతాజీ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సుంకర సాంబశివ రాయల్ పిలుపునిచ్చారు. సమాజ సేవ, దేశ సేవ పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. రాణా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమం, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాణా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, గ్రామస్థులు పాల్గొని నేతాజీకి ఘన నివాళులర్పించారు.

## ప్రతి విద్యార్థి చదువుకోవాలన్న లక్ష్యానికి పరమపద సోపానాలు ఆధార్ అప్డేట్

- శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత మేడ మోహనరావు



**విస్సన్నపేట,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో శ్రీ సిద్ధార్థ విద్యా సంస్థలలో ప్రాథమిక విద్యను అభ్యసించే విద్యార్థిని విద్యార్థులకు ఆధార్ అప్డేషన్ కార్యక్రమం ప్రభుత్వ ఆదేశాలతో ప్రారంభించారు. ప్రతి విద్యార్థి చదువుకోవాలన్న ఆకాంక్షను పురోగమన బాటకు పరమపద సోపానాలుగా విద్యాసంస్థలలోనే విద్యార్థిని విద్యార్థులకు అందుబాటులోకి ఆధార్ సేవలందించడం సంతోషకరమని శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత మేడా మోహనరావు తెలియజేశారు. గతంలో ఆధార్ సేవలు కొరకు పక్క రాష్ట్రాలకు వెళ్లి మార్పులు చేర్పులు చేసుకోవడం జరిగిందని ప్రస్తుతం అలాంటి ఇబ్బందులు లేకుండా సమయం దానం పొదుపు చేసే వీలుగా చదువుకునే పాఠశాలకే వచ్చి ఆధార్ సేవలు అందించేందుకు ప్రభుత్వం పతక రచన చేయటం శుభపరిణామం అని అన్నారు.

## చింతలగరువులో నేతాజీ వర్ధంతి





**పోడూరు,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** పోడూరు మండలం, చింతలగరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నేతాజీ చిత్రాలను ప్రదర్శించి, త్యాగాలను స్మరించుకున్నారు. దేశభక్తి, క్రమశిక్షణను విద్యార్థులలో పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని ప్రధానోపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్య కుమార్ తెలిపారు. నేతాజీ ఆశయాలను ముందు తరాలకు అందించే బాధ్యత అందరిపైన ఉన్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 1997లో నేతాజీ 100వ జయంతి సందర్భంగా RBI విడుదల చేసిన 1 రూపాయి స్మారక నాణేలను సూర్య కుమార్ ప్రదర్శించారు.



తరతరాలుగా కాటమరాజు కథలను నమ్ముకుని కాటమరాజు కథను ప్రచారం చేసుకుంటూ జీవిస్తున్న ప్రకాశం జిల్లా చర్లపల్లి మండలం మోషే ని వారి ఇంటికి వెళ్లి కాటమరాజు సంస్కృతి పరిరక్షణ సమితి జనరల్ సెక్రెటరీ నాగన్న యాదవ్ కలిసి వారి యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటున్న చిత్రం

**–నంద్యాల,ఆగష్టు 18 (వార్తాప్రభ) :**

## పి.ఆర్.సి, మధ్యంతర భృతి పై కాలయాపన సమంజసమా...?

### ---డాక్టర్ డి శ్రీను, రాష్ట్ర అధ్యక్షులు డెమొక్రటిక్ పిఆర్టియు.....



**విజయవాడ (కృష్ణ లంక),ఆగష్టు 18 (వార్తాప్రభ) :** పిఆర్సి కాలపరిమితి పూర్తయి మూడు సంవత్సరాలు కావస్తున్నా వేతన సవరణ కమిషన్ నియమించకపోవడం. మధ్యంతర భృతి ప్రకటించకపోవడం సమంజసం కాదని వేతన జీవుల అవసరాలను గుర్తించి ప్రభుత్వం వెంటనే పిఆర్సి పై కమిషన్ నియమించి 30 శాతం మధ్యంతర భృతి విడుదల చేయాలని డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి .శ్రీను మాట్లాడుతూ పి.ఆర్.సి పై ఉద్యోగ ఉపాధ్యాయులలో అసంతృప్తి ప్రారంభమైందని వెంటనే పెండింగ్ లో ఉన్న ఐదు డి.ఎ లు విడుదల చేయాలని ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు కోరుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో చట్టసభలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వము పై వత్తిడి పెంచాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు. జీవీఎస్ పెరుమాళ్ళు మాట్లాడుతూ టీచర్స్ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా ఉపాధ్యాయులకు విస్తృత మైన సేవలు అందిస్తున్నామని తెలియజేశారు.నూతనముగా ఎంపికైన డైరెక్టర్ లను పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయు లను సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు డి సత్యనారాయణ,రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాఘవ శ్రీనివాసరావు, పెన్షనర్స్ అసోసియేషన్ దివి యూనిట్ అధ్యక్షులు భూపతి భాస్కరరావు, వివిధ మండలాల బాధ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్సై సత్యం సురేష్





**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** వీరవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రేమల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరవల్లి ఎస్సై సత్యం సురేష్ పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్సై సత్యం సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా వ్యవహరించాలని, గుడ్ టచ్--బ్యాడ్ టచ్ గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే పోక్సో చట్టం, ర్యాగింగ్, సైబర్ నేరాలు, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా విద్యార్థులు వేధింపులకు గురైనా, సైబర్ నేరాల బారిన పడినా లేదా ఏదైనా ఆపదలో చిక్కుకున్నా భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కు కాల్ చేసి పోలీసుల సహాయం పొందవచ్చని ఎస్సై సత్యం సురేష్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకుని బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

## కోదండపాణి శ్రీరామ కోదండ దర్శనం మా పూర్వజన్మ సుకృతం





**విస్సన్నపేట,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** స్థానిక శ్రీ లక్ష్మీ గణపతి శంకు చక్ర శ్రీ సీతారామ లక్ష్మణ సహిత శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవాలయంలో అయోధ్య శ్రీరాముని విల్లు విల్లంబులు భక్తులకు అందుబాటులో ఉంచారు. దర్శించుకున్న భక్తులు తమ పూర్వజన్మ సుకృతమని సర్వత్రా అనుకుంటున్నారు. భక్తులు మరియు కళాకారులు రామప్రభువుకు సమర్పించడానికి కోదండశీ( విల్లు విల్లంబులు ) ప్రత్యేకంగా రూపొందించి అన్ని గ్రామాలలో హిందూ దేవాలయాలలో భక్తులకు అందుబాటులో ప్రదర్శించారు. శ్రీరాముని విల్లంబుల కోదండం ప్రాముఖ్యత గురించి శ్రీరాముడి చేతిలో ఉండే విల్లును "కోదండం" అంటారు. అందుకే స్వామివారిని కోదండరాముడు అని పిలుస్తారు. కోదండం సమర్పణ అయోధ్య బాలరాముడి విగ్రహం కోసం సూర్యవంశ ప్రతిరూపంగా స్వచ్ఛమైన మనసుతోఆకర్షణీయమైన విల్లు, బాణాలను ప్రత్యేకంగా చేయించినట్లు నిర్వాహకులు తెలిపారు. విశేష ఆభరణాలు మరియు చెక్కడాలును విల్లంబులను ప్రాచీన రామాయణ వర్ణనల ప్రకారం, సాంప్రదాయ కళాకారులు వైభవోపేతమైన డిజైన్లతో తీర్చిదిద్దారు అని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో దేవాలయాలకు వచ్చే భక్తుల సందర్శనార్థం ఆలయ ప్రాంగణంలో రాముని శౌర్యానికి, ధర్మానికి ప్రతీకలైన ఈ ఆయుధ నమూనాలను ఉంచటంతో భక్తులు విరివిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకోవడం జరిగింది. శ్రీ భద్రావతి సమేత భావన ఋషి స్వామివారి ఆలయంలో శ్రీరాముని ధనుర్ బాణాలు తోపాటు పాదుకలను పద్మశాలి కుల బాంధవులకు అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమానికి ముందు పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సామాజిక వర్గ పెద్దలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ సెలెక్ట్ అయిన క్రీడాకారుడుకు సత్కారము..



**ఏలూరుజిల్లా/నూజివీడు,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** నూజివీడు మండలం అన్నవరం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో రాష్ట్రస్థాయి వాలీబాల్ సెలక్ట్ అయిన క్రీడాకారుడు బాలరాజు 9వతరగతి మెడల్, మెమెంటో తో గ్రామ ప్రముఖులు సత్కరించడం జరిగినదిఅని పాఠశాల ప్రధానోపాధ్యాయిని విజయకుమారి తెలిపారు. అమరావతి చాంపియన్ షిప్ ఆటల పోటీల్లో భాగంగా నూజివీడు నియోజక వర్గ స్థాయిలో సెలెక్ట్ కాబడి, తదుపరి ఏలూరుజిల్లా అల్లూరి సీతారామరాజు స్టేడియంలో జరిగిన అండర్ 17 వాలీబాల్ జిల్లాస్థాయి లో సెలక్ట్ అయి రాష్ట్ర స్థాయికి అర్హత సాధించినాడు. ఆగష్టు 24 నుంచి 27 వరకు తిరుపతి జరిగే రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొంటాడని వ్యాయామ ఉపాధ్యాయుడు పి. రవీంద్ర తెలియచేశాడు. గ్రామప్రముఖులు వీరమాచనేని సత్యన్నారాయణ, చలసాని వెంకట రామారావు, చలసాని గోపాలకృష్ణ, అమల, దువ్వూరి వెంకయ్య, ఆలూరి పూర్ణ చంద్రరావు, కృష్ణ గ్రామప్రముఖులుచే క్రీడాకారుడును సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు గ్రామ ప్రముఖులు, స్కూల్ అభివృద్ధి కమిటీ సభ్యులు, రాజకీయ నాయకులు, గ్రామస్థులు, పాల్గొన్నారు.

## డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ పురస్కారానికి సోమన్న ఎంపిక



**కర్నూలు,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** నందవరం మండల పరిధిలోని జడ్పీహెచ్ స్కూల్ నాగలదిన్నెలో గణితోపాధ్యాయుడుగా పని చేస్తున్న బాలబంధు గద్వాల సోమన్న ను డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ పురస్కారం వరించింది.అనతి కాల వ్యవధిలో శతాధిక పుస్తకాలు ప్రచురించడమే కాకుండా పలు చోట్ల వాటిని ఆవిష్కరించి ప్రముఖులచే ప్రశంశలు పొందారు. బాలసాహిత్యంలో వీరి విశేష కృషికి గాను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు యం. వి. రావు ఫౌండేషన్ వారు ఓ ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 5న ప్రెస్ క్లబ్, విజయవాడలో ఈ పురస్కారాన్ని గద్వాల సోమన్న అందుకోనున్నారు. బహు గ్రంథకర్త,పురస్కార గ్రహీత గద్వాల సోమన్న ను తోటి ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులందరూ అభినందించారు.

## రైతులు తప్పనిసరిగా ఈ క్రాప్ చేయించుకోవాలి

### - మండల వ్యవసాయ అధికారి సూరిబాబు

- హెచ్.ముత్యాలంపాడు,వెలగలేరు గ్రామాలలో
- పంట నమోదు,పంటల బీమా పై రైతులకు అవగాహన





**జి.కొండూరు,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** రైతులు అందరూ తప్పనిసరిగా ఈ క్రాప్ చేయించుకోవాలని స్థానిక మండల వ్యవసాయ అధికారి కె. సి. హెచ్.సూరిబాబు తెలిపారు.పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని హెచ్.ముత్యాలపాడు, వెలగలేరు గ్రామాల లోని రైతు సేవా కేంద్రంలో పంట నమోదు,పంటల బీమా పై మంగళ వారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యంగా రైతులంతా గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి ఈ క్రాప్ చేయించా లని, ఈ క్రాప్ వల్ల కలిగే ప్రయోజనాల గురించి వ్యవసాయ అధికారి సూరిబాబు వివరించారు. పంటల బీమా గడువు (వరి మొక్క జొన్న, ఎర్ర మిరప, పెసర) పంటలకి ఆగస్టు 31 వరకు పొడిగించారని రైతులకు తెలియజేశారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి పంటలకి బీమా చెల్లించాల్సింది గా కోరారు.అలాగే రైతులు ఏపి ఏఐఎంఎస్ (APAIMS) యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ,విఎఎ రైతులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుకున్న వాహనం ఇవ్వలేదు అని వ్యక్తి పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య యత్నం..



**కృత్తివెన్ను,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** బంటుమిల్లి పోలీస్ అధికారులు వాహనాల ప్రమాదాల నివారణకు తమ విధుల్లో భాగంగా మంగళవారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ ఉండగా తాగి బొలెరో వాహనం నడుపుతున్న కృత్తివెన్ను మండలం గరిశి పూడి గ్రామానికి చెందిన వ్యక్తి పట్టుబడ్డారు. సదరు వ్యక్తి కీ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల్లో పాజిటివ్ రావడంతో వాహనాన్ని సీజ్ చేసి కోర్టు నందు జరిమానా చెల్లించాలని చెప్పి, వ్యక్తిగత పూచికత్తు పై సదరు వ్యక్తిని పంపించేసిన పోలీస్ అధికారులు అయితే తన వాహనం ఇవ్వలేదు అనే కారణంతో సదరు వ్యక్తి పెట్రోల్ కొనుక్కుని వచ్చి స్టేషన్ ముందు ఆత్మహత్య ప్రయత్నం చేసాడు. వెంటనే స్పందించిన పోలీస్ అధికారులు సదరు వ్యక్తిని కాపాడి చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.

## కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం.. కార్మిక హక్కులను కాపాడుకుందాం..

- తాటిపాక మధు
- నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు పోరాడుదాం --ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్
- కనీస వేతనం కోసం కాకినాడ కలెక్టరేట్ వద్ద ఏఐటీయూసీ ప్రదర్శన---మహా ధర్నా




**కాకినాడ,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు అవలంబిస్తున్న ప్రజా, కార్మిక విధానాలపై నిరసన వ్యక్తం చేస్తూ మోదీ దిగే వరకు ఆందోళన కొనసాగిస్తామని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు పిలుపు నిచ్చారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వద్ద జిల్లా లో వివిధ రంగాల్లో పనిచేస్తున్నటువంటి కార్మికుల సమస్యలను కూటమి ప్రభుత్వం తక్షణమే పరిష్కారం చేసి, కార్మిక వర్గానికి న్యాయం చేయాలని కోరుతూ ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు పెద్ద ఎత్తున కార్మికులు ఆందోళన చేపట్టారు. అమతకముందు ఇంద్రపాలెం బ్రిడ్జి వద్ద రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం అక్కడ నుంచి కార్మికులు ప్రదర్శనగా బయలుదేరారు అనంతరం జరిగిన ధర్నా కార్యక్రమనాకి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమ నకి ముఖ్య అతిథిగా హాజరైన తాటిపాక మధు మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో కార్మికులందరికి కనీస వేతనం 31000 వేలు కచ్చితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దుచేసి 44 కార్మిక చట్టాలు అమలు చేయాలని కోరారు ఎనిమిది గంటల పని దినం అమలు చేయాలని,స్కీం కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వేతనాలు పెంచాలని అన్నారు మున్సిపాలిటీలో పని చేస్తున్నటువంటి ఔట్సోర్సింగ్ అప్కోస్ కార్మికులను రెగ్యులర్ చేయాలని వెంటనే స్క్రీన్ ఓపెన్ చేయాలని మధు కోరారు మున్సిపాలిటీలో పని చేస్తూ రిటైర్ అయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి, మరణించిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని,పబ్లిక్ టాయిలెట్స్ లో పనిచేస్తున్నటువంటి కార్మికులకు సఫాయి కార్మిక చట్టం ప్రకారం కనీస వేతనం ఇచ్చి, వారికి ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని మధు డిమాండ్ చేశారు హమాలీ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం పోరాటం చేస్తామని ఆయన తెలిపారు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ మెడికల్ శానిటేషన్ , భవన, సెక్యూరిటీ, ఆర్టీసీ అవుట్ సోర్సింగ్ హాస్టల్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు కార్మికులకు ఇళ్లస్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణం చేపట్టి కాలనీలను ఏర్పాటు చేయాలనిఆశ, అంగన్వాడి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి,రాజకీయ అధికారుల వేధింపులు ఆపాలని ప్రసాద్ డిమాండ్ చేశారు 12 వ పీఆర్సీ అమలు చేయాలని రిటైర్డ్ బెనిఫిట్స్ ఇవ్వాలని,మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం అమలు చేసి,పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని,స్కూల్ ఆయాలుగా విధులు నిర్వహిస్తున్న వారికి 25 వేల జీతం ఇవ్వాలి. పెండింగ్లో ఉన్నటువంటి జీతాలను తక్షణమే చెల్లించాలని ప్రసాద్ డిమాండ్ చేశారు కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మెంట్ చేయాలని ప్రసాద్ పిలుపు నిచ్చారు అనంతరం జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బొబ్బిలి శ్రీనివాసరావు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి సత్యనారాయణ, శాక రామకృష్ణ, ఆనందరావు బొత్స శ్రీను, ఏపీ ఆర్టీసీ అవుట్ సోర్సింగ్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ప్రసన్న జీజీ హెచ్ రామయ్య, బంగారు రాజేష్ కాకినాడ జిల్లా నుండి సామర్ల కోట, పిఠాపురం, పెద్దాపురం, తుని మండలం నుంచి కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చారు

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



మల్కాజిగిరి ఆగస్టు 18:(వార్తా ప్రభ ప్రతినిధి): సర్వాయి పాపన్న గౌడ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వినాయక్‌నగర్ మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల ఆత్మగౌరవం, హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన గొప్ప యోధుడని అన్నారు. ఆయన ఆశయాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ సేవలు, పోరాట చరిత్రను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని ఆమె అన్నారు. కార్యక్రమంలో సర్వాయి పాపన్న గౌడ్ సంక్షేమ సంఘం నాయకులు, సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఇంద్రాసింగ్ నగర్‌లో తీవ్ర తాగునీటి ఎద్దడి : హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్ఎస్‌బీ ఏఈకి వినతిపత్రం

**కలుషితమైన భూగర్భ జలాలు.. రోజుకు గంట మాత్రమే వస్తున్న తాగునీరు**

**సమస్యను తక్షణమే పరిష్కరించాలని హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్-ఎస్‌బి ఏఈ రవికి కాలనీవాసుల విజ్ఞప్తి**



కుత్బుల్లాపూర్, ఆగస్టు 18, (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ మండలం చింతల్ పరిధిలోని ఇంద్రాసింగ్ నగర్ కాలనీలో తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చింది. నిత్యం నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించాలని కోరుతూ కాలనీవాసులు జలమండలి (హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్ఎస్‌బీ) అధికారులను ఆశ్రయించారు. ఇంద్రాసింగ్ నగర్ సంక్షేమ సంఘం (వెల్ఫేర్ అసోసియేషన్) అధ్యక్షుడు ఎస్. భూషణం గౌడ్ ఆధ్వర్యంలో కాలనీవాసులు హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్ఎస్‌బీ ఏఈ రవిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్. భూషణం గౌడ్ మాట్లాడారు. చింతల్, కుత్బుల్లాపూర్ ప్రాంతాల్లో ఎక్కడా లేని విధంగా ఒక్క ఇంద్రాసింగ్ నగర్ కాలనీలోనే నీటి ఎద్దడి తీవ్రంగా ఉందన్నారు. కాలనీలో ఉన్న బోర్లు, భూగర్భ జలాలు (గ్రౌండ్ వాటర్) మురికి కాలువల సమీపంలో ఉండటంతో నీరు పూర్తిగా కలుషితమై వాడుకకు కూడా పనికిరాకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక మున్సిపల్ మంచి నీరు రోజుకు కేవలం గంట సమయం మాత్రమే సరఫరా అవుతుండటంతో కాలనీ ప్రజలు, మహిళలు తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారని వివరించారు. కాలనీవాసుల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే పంపుల వేళలను పెంచి, క్రమం తప్పకుండా స్వచ్ఛమైన తాగునీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులను కోరారు. స్పందించిన ఏఈ రవి క్షేత్రస్థాయిలో సమస్యను పరిశీలించి నీటి కొరత తీర్చేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ వినతిపత్రం సమర్పించిన కార్యక్రమంలో ఇంద్రాసింగ్ నగర్ సంక్షేమ సంఘం సభ్యులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# రైతులు ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలి

**ఇరిగేషన్ డిఈ భాస్కర్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 18:(వార్తా ప్రభ ప్రతినిధి) సుజాతనగర్ రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు రైతులు వరి పంట కాకుండా ఇతర ఆరు తడి పంటలు సాగు చేసుకోవాలని ఇరిగేషన్ డి ఈ భాస్కర్ మంగళవారం సుజాతనగర్ రైతు వేదికలో రైతుకులకు వరి పంట సాగులపై సలహాలు సూచనలు తెలియజేశారు అనంతరం వారు మాట్లాడుతూ సింగభూపాలెం చెరువు ఆయకట్టు రైతులు పంటలు సాగు చేసుకునేందుకు ఈ ఖరీఫ్ సీజన్లో కుడి ఎడమ కాలువల ద్వారా నీటిని విడుదల చేస్తామని తెలియజేశారు ప్రస్తుతం ఎలినినో ప్రభావంతో వర్షపావ కారణంగా చెరువులో నీటి సామర్థ్యం తక్కువ ఉన్న నేపథ్యంలో భవిష్యత్తు అవసరాల దృశ్య ఆ యొక్క రైతులు ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో పూర్తిస్థాయిలో నీరు అందించలేమని తెలిపారు వారబంది ప్రకారం వారం విడిచి వారం కుడి ఎడమ కాలువల ద్వారా మాత్రమే నీరు అందిస్తామని రైతులు తమ సొంత వ్యాయ ప్రయాసాలతో మాత్రమే సాగు చేసుకోవాలని సాగునీరు అందక పంట నష్టం జరిగితే నీటిపారుదల శాఖ అధికారులకు ఎటువంటి బాధ్యత లేదని తెలిపారు ఈ కార్యక్రమంలో సుజాతనగర్ తాసిల్దార్ కృష్ణ ప్రసాద్ ఏవో నర్మద ఏ ఈ ఈ. నిరోషా వర్క్ ఇన్స్పెక్టర్ పోతురాజు వెంకట్రావు అధికారులు ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు

# జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివాహిత అదృశ్యం



జవహర్ నగర్, ఆగస్టు 18(వార్తా ప్రభ): ఇంటి నుంచి బయటకు వెళ్ళిన ఓ వివాహితఅదృశ్యమైన ఘటన జవహర్ నగర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదులు తెలిపిన కథనం ప్రకారం... హకీంపేట్ ప్రాంతంలోని సింగాయిపల్లిలోనజియా, భర్త సుభాని, ఇద్దరు పిల్లలతో కలిసి నివసిస్తున్నారు. గత కొంత కాలంగా భార్యభర్తల మధ్య తరచూ గొడవలు చోటుచేసుకుంటున్నాయి. ఈక్రమంలో నజియా(30) పిల్లలతో కలిసి హకీంపేట్ లోని తండ్రి ఇంటికి వెళ్ళింది. ఈ నెల 14న ఇంట్లో ఎవరికి చెప్పకుండ నజియా బయటకు వెళ్ళి ఇంత వరకుతిరిగిరాలేదు. దీంతో ఆమె ఆచూకి కోసం చుట్టుప్రక్కల, బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబసభ్యులు జవహర్ నగర్‌పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# హైదరాబాద్ లో జర్మన్ డోనర్ కబాబ్ స్టోర్

## ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్ ఆగస్టు 18:(వార్తా ప్రభ ప్రతినిధి): ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రీమియం క్విక్ సర్వీస్ రెస్టారెంట్ బ్రాండ్ జర్మన్ డోనర్ కబాబ్ భారత మార్కెట్‌లోకి అధికారికంగా ప్రవేశించింది. హైదరాబాద్‌లోని ఫిల్మ్ నగర్, టాలీవుడ్ లేన్, జూబ్లీహిల్స్‌లో దేశంలోనే తన తొలి ఔట్‌లెట్‌ను ప్రారంభించింది. భారత్‌లో మాస్టర్ ఫ్రాంచైజీ భాగస్వామిగా వ్యవహరిస్తున్న జీబీసీ ఇండియా ఈ విషయాన్ని ప్రకటించింది. హైదరాబాద్ కేంద్రంగా ప్రారంభమైన భారత ప్రయాణాన్ని దశలవారీగా దేశవ్యాప్తంగా విస్తరించేందుకు సంస్థ ప్రణాళికలు రూపొందించింది. దీర్ఘకాలిక వ్యూహంలో భాగంగా దేశవ్యాప్తంగా 450కి పైగా రెస్టారెంట్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. సొంతంగా నిర్వహించే ఔట్‌లెట్లతో పాటు ఫ్రాంచైజీ విధానంలోనూ రెస్టారెంట్లను ఏర్పాటు చేయనుంది.

**డోనర్ కేటగిరీని అభివృద్ధి చేయడమే లక్ష్యం** జర్మన్ డోనర్ కబాబ్ ఇండియా ముఖ్య కార్యనిర్వహణ అధికారి విక్రాంత్ తోమర్ మాట్లాడుతూ, భారత్‌లో కేవలం రెస్టారెంట్ చైన్‌ను ఏర్పాటు చేయడం తమ లక్ష్యం కాదని, దేశంలో డోనర్ ఫుడ్ కేటగిరీని మరింత అభివృద్ధి చేయడమే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత యువ క్విక్ సర్వీస్ రెస్టారెంట్ మార్కెట్లలో భారత్ ఒకటని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన డోనర్ అనుభవాన్ని భారతీయ వినియోగదారులకు అందించడమే తమ లక్ష్యమన్నారు. దేశవ్యాప్తంగా 450కి పైగా రెస్టారెంట్ల ఏర్పాటు లక్ష్యాన్ని సాధించేందుకు అంతర్జాతీయ ప్రమాణాలు, తాజా పదార్థాలు, నాణ్యమైన ఉత్పత్తులతో పాటు భారతీయ యువత అభిరుచులకు అనుగుణమైన ప్రత్యేక అనుభవాన్ని అందించనున్నట్లు తెలిపారు.

**.హైదర్బాద్ నుంచి విస్తరణకు తొలి అడుగు** జీబీసీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ గిన్నీ సాహ్ని మాట్లాడుతూ, జర్మన్ డోనర్ కబాబ్‌తో గత దశాబ్ద కాలంగా కొనసాగుతున్న భాగస్వామ్యం తమకు బ్రాండ్ ప్రమాణాలు, నిర్వహణ విధానాలు, నాణ్యతా ప్రమాణాలపై లోతైన అవగాహన కల్పించిందని తెలిపారు. భారత్‌లో జర్మన్ డోనర్ కబాబ్‌ను ప్రారంభించడం తమ భాగస్వామ్యంలో సహజమైన తదుపరి అడుగని పేర్కొన్నారు. తాజాదనం, రుచి, నాణ్యతతో కూడిన అంతర్జాతీయ స్థాయి డైనింగ్ అనుభవాన్ని భారతీయ వినియోగదారులకు అందించడమే లక్ష్యమన్నారు. హైదరాబాద్‌లో తొలి ఔట్‌లెట్ ప్రారంభించిన అనంతరం మొహాలి, చండీగఢ్‌తో పాటు ఇతర టియర్-1, టియర్-2 నగరాల్లో కార్యకలాపాలను విస్తరించనుంది. కంపెనీ సొంతంగా నిర్వహించే ఔట్‌లెట్లతో పాటు ఫ్రాంచైజీ విధానంలోనూ రెస్టారెంట్లను ఏర్పాటు చేయనుంది.

**ప్రపంచవ్యాప్తంగా జర్మన్ డోనర్ కబాబ్‌కు గుర్తింపు** బెర్లిన్‌లో స్థాపించబడిన జర్మన్ డోనర్ కబాబ్ ప్రస్తుతం యునైటెడ్ కింగ్‌డమ్‌లో ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉంది. యునైటెడ్ కింగ్‌డమ్, అమెరికా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సౌదీ అరేబియా, కెనడా, స్వీడన్, ఐర్లాండ్ తదితర దేశాల్లో ఈ బ్రాండ్ రెస్టారెంట్లు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. సాంప్రదాయ డోనర్ కబాబ్‌కు ఆధునిక రూపాన్ని అందించడం జర్మన్ డోనర్ కబాబ్ ప్రత్యేకత. ఫ్లేమ్-గ్రిల్డ్ డోనర్, తాజా పదార్థాలు, ప్రత్యేక సాస్‌లు, టోస్ట్ చేసిన వాఫిల్ బ్రెడ్‌తో వినియోగదారులకు ప్రత్యేకమైన ఆహార అనుభవాన్ని అందిస్తోంది.

**రుచి, తాజాదనం, నాణ్యతకు ప్రాధాన్యం** భారత్‌లో అందించే ఆహారంలో రుచి, తాజాదనం, నాణ్యతతో పాటు ప్రోటీన్ ఆధారిత ఆహార ఎంపికలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు సంస్థ తెలిపింది. ముఖ్యంగా యువతను ఆకట్టుకునేలా సంగీతం, ఫ్యాషన్, క్రీడలు, ఫిట్‌నెస్, వినోదం, ఆధునిక యువ సంస్కృతితో బ్రాండ్‌ను అనుసంధానం చేయనున్నట్లు పేర్కొంది. భారత్‌లో జర్మన్ డోనర్ కబాబ్ కార్యకలాపాలను జీబీసీ ఇండియా నిర్వహిస్తోంది. ఆహార తయారీ, ఉత్పత్తి అభివృద్ధి, సరఫరా వ్యవస్థ, ఫ్రాంచైజీ అభివృద్ధి రంగాల్లో జీబీసీ ఇండియాకు అనుభవం ఉంది. జీబీసీ ఇండియా, జర్మన్ డోనర్ కబాబ్ భాగస్వామ్యం గత దశాబ్దానికి పైగా కొనసాగుతోందని, ఉత్పత్తి నాణ్యత, సేవలు, నిర్వహణ ప్రమాణాలకు ఇరు సంస్థలు ప్రాధాన్యం ఇస్తున్నాయని సంస్థ వెల్లడించింది.

**యువతను ఆకట్టుకునేలా ప్రత్యేక భాగస్వామ్యాలు** భారత్‌లో బ్రాండ్‌ను యువతకు మరింత చేరువ చేసేందుకు ప్రముఖ సంగీత కళాకారుడు, నటుడు, దర్శకుడు పర్మిష్ వర్మను సాంస్కృతిక భాగస్వామిగా జర్మన్ డోనర్ కబాబ్ నియమించుకుంది. సంగీతం, వినోదం, ఫ్యాషన్, ఫిట్‌నెస్, క్రీడలు, ఆధునిక జీవనశైలితో బ్రాండ్‌ను అనుసంధానం చేస్తూ యువ వినియోగదారులతో బలమైన అనుబంధాన్ని ఏర్పరచుకోవడం ఈ భాగస్వామ్యం లక్ష్యమని సంస్థ తెలిపింది. హైదరాబాద్ నుంచి ప్రారంభమైన జర్మన్ డోనర్ కబాబ్ భారత ప్రయాణాన్ని రానున్న సంవత్సరాల్లో దేశవ్యాప్తంగా విస్తరించేందుకు సంస్థ సిద్ధమవుతోంది. దీర్ఘకాలంలో భారత్‌లో 450కి పైగా ఔట్‌లెట్లను ఏర్పాటు చేయడం తమ ప్రధాన లక్ష్యమని సంస్థ వెల్లడించింది.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తా : కొల్లి కల్పనా చౌదరి

**ఏజెన్సీ ప్రాంత విద్యార్థుల కోసం కొల్లి ఫౌండేషన్ చేయూత అమోఘం సర్పంచ్ శ్రీకాంత్ నాయక్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 18:(వార్తా ప్రభ ప్రతినిధి) సుజాతనగర్,మండలం స్టేషన్ బేతంపుడిలోని ప్రభుత్వ గిరిజన ప్రాథమిక ఆదర్శ పాఠశాల మౌలిక సదుపాయాల కోసం హామీ ఇచ్చిన కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరి తమ ఫౌండేషన్ తరఫున చేస్తున్న సేవలు అమూల్యమైనవని స్థానిక సర్పంచ్ వాంకుడోత్ శ్రీకాంత్ అన్నారు. కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరి పుట్టినరోజు సందర్భంగా మోడల్ మంగళవారం పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్ స్టేషనరి పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఎటువంటి ఆర్థిక భారం లేకుండా తమ ఫౌండేషన్ ద్వారా ఆండగ నిలవడమే కాక, పాఠశాలలో మౌలిక వసతులను మెరుగు పరిచేందుకు కల్పనా చౌదరి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అనంతరంకల్పనా చౌదరి మాట్లాడుతు విద్యార్థులు బాగా చదువుకుని ఉద్యోగాలు సాధించి ఇటు గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలపై శ్రద్ధ వహించి చదువులో రాణించేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాల కోసం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పునఃప్రారంభం

హైదరాబాద్, ఆగస్టు 18:(వార్తా ప్రభ ప్రతినిధి) తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్, డెంటల్ కాలేజీల్లో 2026--27 విద్యా సంవత్సరానికి కన్వీనర్ కోటా కింద ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం తిరిగి ప్రారంభించింది. అభ్యర్థుల నుంచి వచ్చిన పలు అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుని ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు మరో అవకాశం కల్పించినట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ తెలిపారు. నీట్ యూజీ--2026లో నిర్ణీత కటాఫ్ స్కోర్ లేదా అంతకంటే ఎక్కువ మార్కులు సాధించి అర్హత పొందిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్ల అప్‌లోడ్ ప్రక్రియ ఆగస్టు 18, 2026 మధ్యాహ్నం 2 గంటల నుంచి ఆగస్టు 20, 2026 సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుంది. ఇప్పటికే తమ దరఖాస్తులను సమర్పించిన అభ్యర్థులు మళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని యూనివర్సిటీ స్పష్టం చేసింది. అభ్యర్థులు ఇతర వివరాల కోసం గతంలో జారీ చేసిన నోటిఫికేషన్, ప్రాస్పెక్టస్‌ను పరిశీలించాలని సూచించింది. అర్హులైన అభ్యర్థులు https://tsmedadm.tsche.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ గడువు: ఆగస్టు 18, 2026 మధ్యాహ్నం 2 గంటల నుంచి ఆగస్టు 20, 2026 సాయంత్రం 6 గంటల వరకు.

# సైబర్ మోసాల వలలో పడొద్దు-ఒక్క క్లిక్ జీవితాన్ని మార్చొచ్చు

**ఎన్టీఆర్ జిల్లా రూరల్ డీసీపీ బి. లక్ష్మీనారాయణ ఐపీస్**



జగ్గయ్యపేట ఆగస్టు 18(వార్తప్రభ)పట్టణం లోని జేఆర్సీ--విశ్వభారతి డిగ్రీ కళాశాల మరియు మండవ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం సైబర్ క్రైమ్స్‌పై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల్లో సైబర్ నేరాలపై అవగాహన పెంచడంతో పాటు, సైబర్ మోసాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశంగా నిలిచింది. ఈ కార్యక్రమాలకు ఎన్టీఆర్ జిల్లా రూరల్ డీసీపీ బి. లక్ష్మీనారాయణ ఐపీస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సైబర్ నేరాల తీరుపై అవగాహన కల్పించారు. ఆధునిక సాంకేతికతను సైబర్ నేరగాళ్లు ఏ విధంగా తమకు అనుకూలంగా ఉపయోగించుకుంటున్నారో, ప్రజలను నమ్మించి వారి వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ వివరాలు, డబ్బును ఎలా కాజేస్తున్నారో పవరపాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వాస్తవ సంఘటనలను ఉదాహరణలుగా వివరిస్తూ అవగాహన కల్పించారు. నమ్మకం కాదు-నిర్ధారణ ముఖ్యం. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతులను అనుసరిస్తున్న నేపథ్యంలో అప్రమత్తతే ప్రధాన రక్షణ అని అధికారులు సూచించారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయడం, తెలియని వ్యక్తులకు ఓటీపీ లు చెప్పడం, బ్యాంకు వివరాలు, పిన్ లు, పాస్వర్డ్ లు లేదా ఇతర వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం వంటి చిన్న తప్పిదాలు పెద్ద నష్టాలకు దారితీస్తాయని వివరించారు. ముఖ్యంగా విద్యార్థులు సోషల్ మీడియాను వినియోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్ట్లు , మెసేజెస్ , లింక్స్ , ఆన్లైన్ ఆఫర్స్ , ఉద్యోగ అవకాశాల పేరుతో వచ్చే సందేశాలను గుడ్డిగా నమ్మవద్దని సూచించారు. సాంకేతికత మన జీవితాన్ని సులభం చేయాలి. మన జీవితాన్ని ప్రమాదంలోకి నెట్టకూడదు. అనే సందేశాన్ని విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర గ, ఏసీపీ చలసాని శ్రీనివాసరావు , జగ్గయ్యపేట సీఐ పి. వెంకటేశ్వర్లు, ఎస్సై రాజు పాల్గొని సైబర్ నేరాల నివారణ, డిజిటల్ భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

**విద్యార్థులకు కీలక సందేశం** సైబర్ నేరాలపై అవగాహన అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా యువత సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు, దాని వెనుక దాగి ఉన్న ప్రమాదాలను కూడా గుర్తించాలని సూచించారు. ఈ సందర్భంగా జేఆర్సీ --విశ్వభారతి డిగ్రీ కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ పెనుగొండ రాజీవ్ , ప్రిన్సిపాల్ కె .ఎన్ రమేష్ , వైస్ ప్రిన్సిపాల్, డైరెక్టర్లు జె. తిరుపతిరావు, వి వి ఎల్ నారాయణరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే మండవ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులకు పుస్తకాల్లోని విద్యతో పాటు, జీవితంలో ఎదురయ్యే వాస్తవ సవాళ్లపై అవగాహన కల్పించడంలో భాగంగా ఇలాంటి అవగాహనా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని **పలువురు ప్రేర్కొన్నారు. చివరగా ఒక హెచ్చరిక. ఒక బాధ్యత** ఓటీపీ మీది,పిన్ మీది, పాస్వర్డ్ మీది. అవి ఎవరికీ చెప్పకపోవడం మీ భద్రతకు మొదటి అడుగు. డిజిటల్ ప్రపంచంలో వేగం ఎంత పెరిగిందో. సైబర్ నేరగాళ్ల మోసాలు కూడా అంతే వేగంగా మారుతున్నాయి. అందుకే అప్రమత్తతే ఆయుధం. అవగాహనే రక్షణ. బాధ్యతాయుతమైన డిజిటల్ వినియోగమే భద్రతకు మార్గం అని సదస్సుల ద్వారా విద్యార్థులకు బలమైన సందేశాన్ని అందించారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## ఆత్మ గౌరవం, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయులు సర్వాయి పాపన్న గౌడ్ -శాసనసభ్యులు అరికెపూడి గాంధీ.



శేరిలింగంపల్లి,ఆగస్టు 18 (వార్తాప్రభ):బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి సందర్భంగా ఆల్విన్ ఎక్స్ రోడ్డులోని ఆయన విగ్రహానికి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పూలమాల వేసి నివాళులర్పించారు. తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్,నార్నె శ్రీనివాసరావు,ఉప్పలపాటి శ్రీకాంత్‌తో పాటు గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ పాపన్న గౌడ్ అణగారిన వర్గాల ఆత్మగౌరవం,సామాజిక న్యాయం కోసం పోరాడిన ప్రజా యోధుడని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన గౌరవం, అవకాశాలు, ప్రాతినిధ్యం కల్పించాలన్న ఆయన ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పాపన్న పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు,గౌడ సంక్షేమ సంఘం సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం



మల్కాజిగిరి : ఆగస్టు 18:(వార్తా ప్రభ ప్రతినిధి)విద్యార్థుల, అధ్యాపకుల, కార్యాలయ సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డా. బండి రాజు తెలిపారు. ఆనంద్ ఐ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో మంగళవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ శిబిరంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమగ్ర కంటి పరీక్షల్లో దృష్టి సామర్థ్య పరీక్షలు, కంటి సంబంధిత వ్యాధుల నిర్ధారణ, కంటిశుక్లం (క్యాటరాక్ట్), గ్లాకోమా వంటి వ్యాధుల స్క్రీనింగ్ నిర్వహించారు. అలాగే కంటి సంరక్షణ, పరిశుభ్రతపై వైద్య నిపుణులు అవగాహన కల్పించారు. అవసరమైన వారికి తదుపరి చికిత్స కోసం ఆనంద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌కు రిఫర్ చేసినట్లు ఆయన తెలిపారు. కంటి సంబంధిత సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా దృష్టి లోపాలను నివారించవచ్చని వైద్యులు సూచించారు. విద్యార్థులు తమ కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మల్కాజిగిరి ఎన్ఎస్ఎస్ యూనిట్లు మరియు ఆనంద్ ఐ ఇన్‌స్టిట్యూట్ వారు సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అడవి రాజు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ కదిరి హరిత, డాక్టర్ ఎడ్ల ప్రదీప్, అకడమిక్ కో ఆర్డినేటర్లు గుణాకర్, డాక్టర్ మల్లిక, ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డాక్టర్ రాజేశ్ కుమార్, ప్రొ. వెంకటరెడ్డి, డాక్టర్ యాదగిరి, డాక్టర్ లలిత, స్వాతి, శైలజ తదితర అధ్యాపక బృందం, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాలిక అదృశం. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన తల్లి.



జవహర్ నగర్ ఆగస్టు 18 (వార్తా ప్రభ): ఓ బాలిక అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదులు తెలిపిన కథనం ప్రకారం... వేముల అనూష కుటుంబం జవహర్ నగర్ లో నివాసం ఉంటున్నారు. అనూష కు 14 సంవత్సరాల వయసు గల కుమార్తె వేముల సాయి ప్రియ(అలియాస్ గంగ) మానసిక వైకల్యంతో బాధపడుతూ మాట్లాడడంలో ఇబ్బంది పడుతూ ఉంది. ఈ మేరకు సాయి ప్రియ ఈనెల 17వ తేదీన ఉదయం 8:30 గంటలకు తల్లి పనికి వెళ్లిన సమయంలో ఇంట్లో నుంచి బయటికి వెళ్లిపోయింది. తల్లి అనూష సాయంత్రం పని ముగించుకొని ఇంటికి వచ్చేసరికి ఇల్లు తాళం వేసి ఉండడంతో పాటు కుమార్తె కనిపించలేదు. ఈ మేరకు తల్లి సాయి ప్రియ గూర్చి చుట్టుపక్కల వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు తల్లి జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు సాయి ప్రియ ఆచూకీ తెలిసినట్లయితే ఈ కింది ఫోన్ నంబర్ లైన 8712 662027 లేక 871266 2103 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# లంచం తీసుకున్న కేసులో ముగ్గురికి రిమాండ్

విజయవాడ లీగల్, ఆగస్టు 18:(వార్తా ప్రభ ప్రతినిధి) ప్రకాశం జిల్లాలో మైనింగ్ క్వారీలో జరిగిన ప్రమాద కేసులో అనుకూలమైన నివేదిక ఇచ్చేందుకు హైదరాబాద్‌లోని డైరెక్టరేట్--జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ డిప్యూటీ డైరెక్టర్ యు. శివ శంకర్‌తోపాటు మైనింగ్ కంపెనీ ప్రతినిధి ఎస్. వెంకట సురేష్ కుమార్ నుంచి మధ్యవర్తి ఎ.శుభకర్ రెడ్డి ద్వారా రూ. 2 లక్షల లంచం తీసుకున్న కేసులో సిబిఐ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. లోగడ డిప్యూటీ డైరెక్టర్‌కు లక్ష లంచం ఇచ్చినట్లు సిబిఐ గుర్తించింది. అనుకూల నివేదికతోపాటు మైనింగ్ సంస్థ నుండి త్రైమాసిక లంచాల కోసం 2 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. ఒంగోలులో లంచం తీసుకుంటుండగా సిబిఐ అధికారులు ముగ్గురిని సోమవారం అరెస్టు చేసి, విజయవాడకు తరలించారు. ఒంగోలు, కడప, హైదరాబాద్‌లో నిందితుల ఇళ్లలో సిబిఐ సోదాలు నిర్వహించింది. ముగ్గురిని విచారణ అనంతరం సిబిఐ న్యాయస్థానంలో హాజరుపరిచారు. న్యాయమూర్తి వచ్చేనెల 1వ తేదీ వరకు రిమాండ్ విధిస్తూ, విజయవాడ జిల్లాజైలుకు తరలించారు. కేసు దర్యాప్తు సాగుతుందని సిబిఐ అధికారులు పేర్కొన్నారు.

# సంపాదకీయం

## గుట్టు తెలిసిందిట... జగన్ ఇక ఆపేది లేదట !

వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆలోచనలు వ్యూహాలు అన్నీ భిన్నంగా ఉంటాయి. అందరూ నడిచే దారిలో ఆయన నడవరు. నాటకీయంగా ఉంటాయని కొన్ని పనులు ఆయన అసలు చేయరు. తన మనసుకు ఏది నిజం అనిపిస్తే అది చేస్తారు. దానినే ఎప్పటికీ నమ్ముతారు. ఇక రాజకీయంగా చూస్తే జగన్ ది 17 ఏళ్ళ అనుభవం. మరో మూడేళ్లలో రెండు దశాబ్దాలు పూర్తి చేసుకోబోతున్నారు. ఈ సుదీర్ఘ కాలంలో జగన్ నేర్చుకున్న అనుభవాలు తక్కువేమీ కావని అంటున్నారు. అంతే కాదు ఆయనకు అన్నింటి కంటే జనం పల్స్ బాగా తెలుసు అని అంటున్నారు. జనాల భాష ఆయనకు అర్థం అయినంతగా ఎవరికీ కాదని అంటున్నారు. మరి ఎందుకు ఓటములు అంటే పార్టీలో లోపాలే అన్నది కూడా తెలుసు అంటున్నారు. 2024 లో కూడా వైసీపీ దారుణంగా ఓడాల్సింది కాదని వైసీపీ వారే కాదు తటస్థులు విశ్లేషకులు కూడా అంటారు, పార్టీ కాడె వదిలేసిన క్యాడర్ పట్టించుకోని లీడర్ల వల్లనే అలాంటి రిజల్ట్ వచ్చిందని కూడా చెబుతారు. అందుకే జగన్ ఈసారి పక్కా ప్లాన్ తో ఉన్నారని అంటున్నారు. అన్ని రకాలైన జాగ్రత్తలు తీసుకుంటున్నారు అని కూడా చెబుతున్నారు. ఆ కిక్కే వేరే లెవెల్ : ఇదిలా ఉంటే 2024 భారీ ఓటమి తరువాత జగన్ కొన్నాళ్ళ పాటు తాడేపల్లి ఆఫీసులోనే ఉండిపోయారు. అలాగే జనానికి దూరం పాటించారు. ఇటీవలనే ఆయన బయటకు వస్తున్నారు. జిల్లాల పర్యటనలు చేస్తున్నారు. అఫ్ కోర్స్ అవి పార్టీ నేతల పరామర్శలు అనుకున్నా కూడా జగన్ జనం మూడ్ ని కూడా అధ్యయనం చేయడానికే ఈ విధంగా చేస్తున్నారు అని అంటున్నారు. ఈ మధ్యనే జగన్ గోదావరి జిల్లాలు ఉత్తరాంధ్రా కర్నూల్ పర్యటనలు చేపట్టారు. ఎక్కడ చూసినా జనాలు తండోపతండాలుగా వచ్చారు. అంతటా ఒకే రకమైన ఆదరణ, ఒకే రకమైన అభిమానాన్ని జనాలు చూపించారు. దాంతో జగన్ తో పాటు వైసీపీ కూడా ఫుల్ జోష్ లో ఉంది అని చెబుతున్నారు. ఇక ఈ టూర్లు వైసీపీకి ఇచ్చిన కిక్ వేరే లెవెల్ అని అంటున్నారు. ఈ టూర్ల వల్ల వైసీపీకి అన్నీ మంచి రాజకీయ లాభాలే అని అంటున్నారు. వైసీపీ లీడర్ లో క్యాడర్ లో నిరాశను ఒక్కసారిగా ఉఫ్ అని ఊదేసినట్లు అయింది అని అంటున్నారు. జనంలో వైసీపీ ఉంది, కష్టపడితే విజయం మనదే అన్న ధీమా వారికి వచ్చింది అని అంటున్నారు. అంతే కాదు వైసీపీ కోసం ఏమైనా చేయవచ్చు, కూటమి ప్రభుత్వం మీద పోరాటం చేసినా జనాలు ఉన్నారు అన్న భరోసా కూడా వారిలో ఏర్పడింది అని అంటున్నారు. ఆ విధంగా జగన్ టూర్లు పార్టీలో ఫుల్ హుషార్ ని నింపాయని అంటున్నారు. అంతే కాదు కూటమి పెద్దలలో గుబులు కూడా తీసుకుని వచ్చాయని వైసీపీలో చర్చ సాగుతోంది. కేవలం రెండేళ్ళు మాత్రమే కూటమి పాలన పూర్తి అయిన ఈ తరుణంలో జగన్ వెంట జనాలు వెళ్తున్నారు అంటే కూటమి ఉలిక్కిపడేలా పరిస్థితులు ఉన్నాయా అన్న చర్చ కూడా అటు వైపు ఉంది. ఆ విధంగా కూటమిలో తర్జన భర్జనను పెంచేలా జగన్ టూర్లు చేయగలిగాయి అని అంటున్నారు. మరి తమకు పట్టు ఎంత ఉందో తెలిసింది, కూటమిలో గుబులు పెంచామని ఆ విధంగా వారి గుట్టు తెలిసిందని వైసీపీ అధినాయకత్వం భావిస్తోంది. పార్టీలో కూడా వేయి ఏనుగుల బలాన్ని ఇస్తోంది. కాబట్టి టూర్లు అసలు ఆపకూడదని అధినాయకత్వం గట్టిగా తీర్మానించుకుంది అని అంటున్నారు. తప్పు మనదే తప్పు జనాలది కాదు, గట్టిగా కష్టపడితే జనాలు మన వైపు చూసి ఆదరించి అక్కున చేర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నారు అని కూడా వైసీపీలో చర్చ సాగుతోంది. దాంతో ఈ దూకుడుని కంటిన్యూ చేయాలని జనంలో ఉంటూ జనంతోనే జగన్ అన్నట్లుగా రానున్న రోజులలో మరింత విస్తృతంగా పర్యటనలు చేయాలని వైసీపీ భారీ ప్లాన్స్ తో సిద్ధంగా ఉంది అని అంటున్నారు. జనాలలో జగన్ ఉంటే ఎన్ని ఆంక్షలు ఎవరు పెట్టినా రెట్టింపు బలంతో దూసుకుపోవచ్చు అన్నదే ఆ పార్టీ ఆలోచనగా ఉందిట. సో జగన్ ఇక మీదట మరిన్ని టూర్లకు రెడీ అవుతున్నారు. ఎపుడు ఎక్కడ అంటే వెయిట్ అండ్ సీ.

## తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు.



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 18 :(వార్త ప్రభ ప్రతినిధి)** పశ్చిమ ప్రజల తాగునీటి సమస్యలను తీర్చడానికి, కొత్త తాగునీటి వాటర్ ట్యాంకుల నిర్మాణానికి ఎమ్మెల్యే సుజనా చౌదరి త్వరలో శంకుస్థాపన చేయనున్నారు. భవానిపురం, లారీ స్టాండ్ ఏరియాలో నూతనంగా నిర్మించనున్న వాటర్ ట్యాంకుల ప్రాంతాన్ని కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ఈ ఈ శ్రీనివాస్, మెగా ఇంజనీరింగ్ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు.. పశ్చిమ ప్రజలకు తాగునీటిని అందించేందుకు రూ 55 కోట్లతో 5 ఈ ఎల్ ఎస్ ఆర్, ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకుల నిర్మాణానికి ఎమ్మెల్యే సుజనా చౌదరి ఈ నెల 21 న శంకుస్థాపన చేయనున్నారని కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు. ఏఈ లు జనార్ధన్, ఇస్మాయిల్, జాస్మిన్ తదితరులు పాల్గొన్నారు..



కాటమరాజు సమరస్మృతి పరిరక్షణ సమితి జనరల్ సెక్రెటరీ నాగన్న యాదవ్ మార్కాపురం జిల్లా చెర్ల పెద్ద చర్లపల్లి మండలం పెద్ద అలవపాడు గ్రామంలో ఉన్న మాసిపోగు నాగయ్య ఇంటికి వెళ్లి వారి దగ్గర ఉన్న కాటమరాజు కథలు తాళపత్ర గ్రంధాలను పరిశీలిస్తున్న చిత్రం **– వార్తా ప్రభ, నంద్యాల**

# కీళ్ల నొప్పులు, ఎముకల బలహీనతను నిర్లక్ష్యం చేయొద్దు

**ఆస్టియో ఆర్థరైటిస్, ఆస్టియోపోరోసిస్‌పై అవగాహన అవసరం**

**-ఎముకలు, కీళ్ల శస్త్రవైద్య నిపుణుడు డాక్టర్ వై. మహేష్**



**విజయవాడ, ఆగస్టు 18:(వార్తా ప్రభ ప్రతినిధి):** వయసుతోపాటు జీవనశైలిలో మార్పులు, అధిక బరువు, శారీరక శ్రమ లేకపోవడం, పోషకాహార లోపం కారణంగా కీళ్లు, ఎముకలకు సంబంధించిన సమస్యలు పెరుగుతున్నాయని ప్రముఖ ఎముకలు, కీళ్ల శస్త్రవైద్య నిపుణుడు డాక్టర్ వై. మహేష్ తెలిపారు. ఆస్టియో ఆర్థరైటిస్, ఆస్టియోపోరోసిస్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. వాసవ్య నర్సింగ్ హోంలో డాక్టర్ సమరం అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ఆరోగ్య సదస్సులో డాక్టర్ మహేష్ ప్రసంగించారు. ఆస్టియో ఆర్థరైటిస్ ప్రధానంగా మోకాళ్లు, నడుము, తుంటి, చేతుల కీళ్లను ప్రభావితం చేస్తుందని చెప్పారు. కీళ్లలో నొప్పి, బిగుతు, కదలికలో ఇబ్బంది, మెట్లు ఎక్కేటప్పుడు లేదా ఎక్కువసేపు నడిచినప్పుడు నొప్పి పెరగడం ఈ వ్యాధి ప్రధాన లక్షణాలని వివరించారు. వయసు పెరిగేకొద్దీ కొందరిలో ఎముకల సాంద్రత, బలం తగ్గి అవి పెళుసుగా మారే పరిస్థితినే ఆస్టియోపోరోసిస్ అంటారని తెలిపారు. ప్రారంభ దశలో స్పష్టమైన లక్షణాలు కనిపించకపోవడంతో దీనిని 'నిశ్శబ్ద వ్యాధి'గా పరిగణిస్తారని చెప్పారు. ముఖ్యంగా వృద్ధుల్లో తుంటి, వెన్నెముక, మణికట్టు ఎముకలు విరగడం తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చని హెచ్చరించారు. ఈ సమస్యలను నివారించేందుకు సమతుల్య ఆహారం, క్రమబద్ధమైన వ్యాయామం, సరైన శరీర బరువు, తగినంత కాల్షియం, విటమిన్--డి, సూర్యరశ్మి అవసరమన్నారు. పొగతాగడం, అధిక మద్యపానానికి దూరంగా ఉండాలని సూచించారు. కీళ్ల సమస్యలు ఉన్నవారు వైద్యుల సలహాతో నడక, ఈత, సైక్లింగ్ వంటి తక్కువ ప్రభావం కలిగిన వ్యాయామాలు చేయాలన్నారు. ఎముకలు, కండరాల బలానికి బరువును మోసే వ్యాయామాలు ఉపయోగకరంగా ఉంటాయని వివరించారు. వృద్ధులు ఇంట్లో జారిపడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే కంటి చూపు, ఎముకల ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. నిరంతర కీళ్ల నొప్పులు, వెన్నునొప్పి, ఎత్తు తగ్గడం లేదా చిన్న దెబ్బకే ఎముక విరగడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దన్నారు. వైద్యుల సూచన మేరకు అవసరమైన వారు ఎముకల సాంద్రతను తెలుసుకునేందుకు డెక్సా స్కాన్ చేయించుకోవాలని చెప్పారు. చిన్న వయసు నుంచే ఎముకలు, కీళ్ల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం ద్వారా భవిష్యత్తులో వచ్చే సమస్యలను నివారించవచ్చని డాక్టర్ మహేష్ పేర్కొన్నారు. అనంతరం సదస్సులో పాల్గొన్న వారి సందేహాలను నివృత్తి చేశారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో పీడీ ఆకస్మిక తనిఖీలు

**ఐవీఆర్ఎస్‌లో ప్రతికూల ఫలితాలపై ప్రత్యేక దృష్టి**



**సంగం ఆగస్టు 18 (వార్తాప్రభ ప్రతినిధి)** ఆత్మకూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను ప్రాజెక్టు డైరెక్టర్ బి. హేనాసుజన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంగం మండలం సంగం తొగటపాళెం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి కేంద్రం పనితీరును పరిశీలించారు. పీపీపీ ఐవీఆర్ఎస్ కాల్స్‌లో ప్రతికూల శాతం నమోదైన కేంద్రాలపై ప్రత్యేకంగా దృష్టి సారించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏఐ స్క్రీనింగ్ పిల్లల గ్రోత్ మానిటరింగ్ ప్రీస్కూల్ హాజరు తదితర అంశాలను పరిశీలించారు. ఆన్‌లైన్‌లో నమోదైన వివరాలు క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను సరిపోల్చి చూశారు. కేంద్రాల్లోని ఇండక్షన్ స్టవ్ పనితీరును కూడా తనిఖీ చేశారు. ఆత్మకూరు ప్రాజెక్టు పరిధిలో మొత్తం నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఆత్మకూరు అర్బన్ పరిధిలోని క్రిస్టియన్‌పేట బీసీ కాలనీ ఆత్మకూరు ఈహెచ్‌డబ్ల్యూ కేంద్రాలతో పాటు సంగం మండలంలోని సంగం తొగటపాళెం కేంద్రాన్ని సందర్శించారు. పోషకాహారంపై అవగాహన అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు బాలింతలకు అందిస్తున్న బాల సంజీవిని కిట్ వినియోగం ప్రయోజనాలపై తల్లులకు అవగాహన కల్పించారు. 7 నెలల నుంచి 3 సంవత్సరాల వయసు పిల్లలకు అందించే బాలామృతం వల్ల కలిగే పోషక ప్రయోజనాలను వివరించారు. కేంద్రాల్లోని గుడ్లు బాలామృతం తదితర నిల్వలను పరిశీలించి రికార్డులతో సరిపోల్చి ధ్రువీకరించారు. పీపీపీ ఐవీఆర్ఎస్ కాల్స్‌లో అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు సానుకూలంగా నమోదయ్యేలా తల్లులకు కార్యక్రమాలు సేవలపై అవగాహన కల్పించాలని అంగన్‌వాడీ టీచర్లకు పీడీ సూచించారు. పిల్లలకు అందుతున్న సేవలు పోషకాహారం ప్రీస్కూల్ కార్యక్రమాలపై తల్లిదండ్రులకు నిరంతరం అవగాహన కల్పించాలని ఆదేశించారు.

# స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ ఎస్ ఐ ఆర్ -2026 ప్రక్రియ వేగవంతం చేయాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 18 :(వార్త ప్రభ ప్రతినిధి)** స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ ఎస్ ఐ ఆర్ -2026 ప్రక్రియ వేగవంతం చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వారితో కమిషనర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్సో విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల తూర్పు పశ్చిమ మరియు సెంట్రల్ నియోజకవర్గాలలో నోటీసుల జారీ మరియు హియరింగ్ ల స్థితిగతులను తెలుసుకున్నారు. 80-విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పరిధిలోని మొత్తం 48,568 నోటీసులు జనరేట్ చేయగా, ఇప్పటివరకు 869 హియరింగలు పూర్తి చేశారు అని తెలిపారు. 79-విజయవాడ వెస్ట్ అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 51,873 నోటీసులు జనరేట్ చేయగా, ఇప్పటివరకు 3,787 హియరింగ్స్ పూర్తయింది. అదేవిధంగా 81-విజయవాడ ఈస్ట్ అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 36,856 నోటీసులు జనరేట్ చేసి, ఇప్పటివరకు 6,140 హియరింగ్స్ పూర్తయ్యాయి. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి అర్హత కలిగిన ఓటరుకు అవకాశం కల్పిస్తూ, నోటీసుల పంపిణీ, విచారణలు, ధృవీకరణ మరియు తదుపరి ప్రక్రియలను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న నోటీసుల పంపిణీని వేగవంతంగా పూర్తి చేసి, నిర్ణీత గడువులోగా హియరింగ్స్ మరియు తదుపరి ప్రక్రియలను పూర్తి చేయాలని ఏఈఆర్ఓలు, సంబంధిత సిబ్బందికి సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి అర్హత కలిగిన పౌరుడి హక్కును పరిరక్షించడం, ప్రక్రియను పారదర్శకంగా మరియు నిష్పక్షపాతంగా నిర్వహించడం మా ప్రధాన బాధ్యత. పెండింగ్‌లో ఉన్న నోటీసులు, విచారణలను వేగంగా పూర్తి చేసి ప్రక్రియను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని కమిషనర్ ధ్యానచంద్ర హెచ్.ఎం. పేర్కొన్నారు. ప్రజలు కూడా తమకు నోటీసులు అందిన వెంటనే ఆ నోటీసులో ఉన్న తేదీ, సమయం మరియు కార్యాలయమునకు ప్రజలు హాజరయ్యి నోటీసులో ఉన్న 11 పత్రాలలో ఒక పత్రం ని సమర్పించి వారి ఓటుని పరిరక్షించుకోవాలని కోరారు.

# మార్కెట్ అంచనాలు వ్యాపారంలో కీలకం



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 18:(వార్త ప్రభ ప్రతినిధి)** నిరంతరం మార్పుచెందే వ్యాపార అవసరాలు, వినియోగదారుల కోరికలను దృష్టిలో ఉంచుకుని వ్యాపార వ్యూహాలను రచించాలని, విజయవంతమైన వ్యాపారంలో ఈ నిర్ణయాలు కీలకపాత్ర పోషిస్తాయని ప్రముఖ వ్యాపార విశ్లేషకుడు, అట్టిట్యూడ్ పాజిటివ్ బిహేవియర్ మేనేజ్మెంట్ ట్రైనింగ్ సొల్యూషన్ సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ డి.వి.రమణమూర్తి అన్నారు. కెబిఎన్ కళాశాల మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం 'ద మైండ్ సెట్ దట్ బిల్డ్స్ సక్సెస్ ఫుల్ బిజినెస్ లీడర్స్' అనే అంశపై గౌరవ ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ప్రధానవక్తగా పాల్గొన్న రమణమూర్తి మాట్లాడుతూ వ్యాపార రంగంలో విజయాన్ని సాధించాలంటే కేవలం విద్యార్హతలు, సాంకేతిక నైపుణ్యాలు మాత్రమే సరిపోవని, సరైన మైండ్ సెట్, నాయకత్వ లక్షణాలు, సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకునే నైపుణ్యాలు, భావోద్వేగ ప్రజ్ఞా నైపుణ్యాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. వ్యాపార రంగంలో వస్తున్న మార్పులు, మార్కెట్ ట్రెండ్స్‌ను నిరంతరం గమనిస్తూ, పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని విద్యార్థులు పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేయడం, సానుకూల దృక్పథాన్ని పెంపొందించుకోవడం, సమస్యలను అవకాశాలుగా మలచుకోవడం, నిర్ణయాత్మక సామర్థ్యాన్ని మెరుగుపరుచుకోవడం వంటి అంశాలపై ఆయన అనేక ప్రాయోగిక ఉదాహరణలతో అవగాహన కల్పించారు. వర్తమానంలో జరుగుతున్న అనేక అంతర్జాతీయ వ్యాపార, వాణిజ్యత సంఘటనలను విశ్లేషిస్తూ ఆయా సందర్భాల్లో వ్యక్తులు ప్రపంచ మార్కెట్ లీడర్లుగా ఎదిగిన సందర్భాన్ని రమణమూర్తి వివరించిన తీరు విద్యార్థులను చైతన్యవంతులను చేసింది. అనేక ఉదాహరణలు చెబుతూ విద్యార్థులు భవిష్యత్‌లో సమర్థవంతమైన బిజినెస్ లీడర్లుగా ఎదగడానికి అవసరమైన నైపుణ్యాలపై దిశానిర్దేశం చేశారు. పిజి కోర్సెస్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులపై ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని పొందుతూ, అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, విభాగాధిపతి రవికిరణ్ తదితరులు రమణమూర్తి సత్కరించారు.

# భవానిపురంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 18 :(వార్త ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి చొరవతో భవానిపురం లో ఫ్లాటేడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో 1.5 ఎకరాల విస్తీర్ణంలో రూ 7.5 కోట్లతో లారీ స్టాండ్ ఏరియాలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయనున్నారు.. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ఏపీ ఐ ఐ సి జోనల్ మేనేజర్ కే బాబ్జీ తో కలిసి మంగళవారం ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మించనున్న స్థలాన్ని పరిశీలించారు.. ఫ్లాటేడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఏర్పాటు వలన స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి..త్వరలో ఎమ్మెల్యే సుజనా చౌదరి ఈ ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారని కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు..

## "సుజనా ఫౌండేషన్" ఆధ్వర్యంలో 27 మంది గర్భిణీలకు ఉచిత వైద్య పరీక్షలు



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 18 :(వార్త ప్రభ ప్రతినిధి)** .ఎమ్మెల్యే సుజనా చౌదరి "సుజనా ఫౌండేషన్" ఆధ్వర్యంలో గర్భిణీల కోసం ప్రారంభించిన ఉచిత మొబైల్ 2డీ ఎకో హెల్త్ స్క్రీనింగ్ క్యాంపులకు విశేష స్పందన లభిస్తోంది. చిట్టినగర్ లోని ,సర్కిల్ వన్ కార్యాలయం వద్ద మూడో విడత , మంగళవారం నిర్వహించిన ఈ ఉచిత హెల్త్ స్క్రీనింగ్ లను గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకున్నారు. ఈ ఉచిత హెల్త్ స్క్రీనింగ్ ల ద్వారా మహిళలో గర్భధారణ సమయంలో వచ్చే గుండె జబ్బులు ముందుగానే గుర్తించి ప్రాణాంతక సమస్యలను నివారించడం సాధ్యమవుతుంది. పేద, మధ్య తరగతి మహిళలు , గర్భిణీల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, ఎటువంటి ఖర్చు లేకుండా అత్యాధునిక డయాగ్నస్టిక్ సేవలను పేదల ముంగిటకే చేర్చాలని "సుజనా ఫౌండేషన్" లక్ష్యంగా పెట్టుకుంది.. మధ్యాహ్నం వరకు కొనసాగిన ఈ శిబిరంలో 27 మంది గర్భిణీలకు 2డీ ఎకో మాటర్నల్ కార్డియాక్ రిస్క్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ విజయ్ సుధా, 2 డీ ఏకో టెక్నీషియన్ షారోన్ వైద్య సేవలు అందించి గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు..కూటమి నేతలు వేంపలి గౌరీ శంకర్, నాగోతి రామారావు, ఆకారపు విజయ కుమారి,సుజనా ఫౌండేషన్ సిబ్బంది, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు ఈ శిబిరంలో సేవలందించారు..

## నగరాభివృద్ధిలో కాంట్రాక్టర్ల సహకారం ఎంతో అవసరం

**విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 18 :(వార్త ప్రభ ప్రతినిధి)** నగరాభివృద్ధిలో కాంట్రాక్టర్ల సహకారం ఎంతో అవసరం అని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్‌లో కాంట్రాక్టర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టేందుకు నగరపాలక సంస్థ కాంట్రాక్టర్లకు సుమారు రూ. 50 కోట్ల నిధులను సమకూర్చేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. నగర అభివృద్ధి పనులు సకాలంలో పూర్తికావడానికి కాంట్రాక్టర్ల సహకారం ఎంతో అవసరమని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, సౌకర్యాలు అందించేందుకు అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేయాలని కోరారు. నగర అభివృద్ధికి సంబంధించి కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా కమిషనర్ అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విజయవాడను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కమిషనర్ ధ్యానచంద్ర కోరారు.

## మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓ సీ అందజేత



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 18 :(వార్త ప్రభ ప్రతినిధి)** ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్. ఓ. సి ) లను జారీ చేస్తున్నారు. ఎమ్మెల్యే , ఆదేశాలతో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , బీజేపీ నాయకులు పోతిన భేసు కంటేశ్వరుడు, నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ బెవర సాయి సుధాకర్, టీడీపీ నాయకులు మైలవరపు దుర్గారావు భవానిపురం, ఎన్డీయే కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సీ ను అందజేశారు...47 వ డివిజన్ చిట్టి నగర్ కు చెందిన దేవు హేమంత్ కుమార్ ( 17) రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వైద్య సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 7 లక్షల 83 వేల విలువైన ఎల్ ఓ సీ ను అందజేశారు.. త్వరితగతిన స్పందించి ఎల్ ఓ సీ ను అందజేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు బాధితుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## హితోక్తులు

ఆశయం పెద్దదిగా
ఆలోచన ఉన్నతంగా
పదిమందికి మేలుగా
ఉంటేనే గొప్పేగా
బ్రతికే విధానంలో
ఆదర్శం విరియాలి
మనం నడిచే దారిలో
నిజాయితీ ఉండాలి
కాదు కాదు మాటల్లో
చూపాలోయ్! చేతల్లో
అప్పుడే దక్కుతుంది
గౌరవం జీవితాల్లో
మనం చేయు ప్రతి పనిలో
పరోపకారముండాలి



ఈ సభ్య సమాజంలో
జ్యోతుల్లా వెలగాలి

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# పేదలకు ఉచిత వైద్య సేవలు.!

**ఈ నెల 23న ఉచిత వైద్య శిబిరం.**



**మచిలీపట్నం ఆగస్టు 18:(వార్తా ప్రభ ప్రతినిధి)**పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ఈ నెల 23వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు మచిలీపట్నంలోని సాయిబాబా గుడి సమీపంలోని సేవ్ హాస్పిటల్ వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు బి.ఆర్. ఆంజనేయులు తెలిపారు.కీర్తిశేషులు వంగవీటి మోహనరంగా ఆశయాలను కొనసాగిస్తూ, ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం అందించాలనే సంకల్పంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగే ఈ శిబిరాన్ని శ్రీమతి వంగవీటి ఆశా కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నట్లు తెలిపారు.శిబిరంలో పేదలకు గుండె పరీక్షలు, మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు, దంత పరీక్షలు, కంటి పరీక్షలు తదితర వైద్య సేవలను ఉచితంగా అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు జాతీయ ఆర్ఎంపీ, పీఎంపీ సంఘాల సమైక్య వ్యవస్థాపక అధ్యక్షులు, గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొండిశెట్టి సురేష్‌బాబు తెలిపారు.మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలనే ఉద్దేశంతో వారికి అవసరమైన వైద్య పరీక్షలను ప్రత్యేకంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. వ్యాధులను ముందుగానే గుర్తించి తగిన వైద్య సలహాలు పొందేలా ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, అవసరమైన వారికి వైద్య సూచనలు అందించనున్నట్లు తెలిపారు.పేద ప్రజలకు వైద్య ఖర్చుల భారం తగ్గించి, వారికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టామని డా. కొండిశెట్టి సురేష్‌బాబు పేర్కొన్నారు. వంగవీటి ఆశా కిరణ్ సూచనలు, ఆశయాలకు అనుగుణంగా నిర్వహిస్తున్న ఈ ఉచిత వైద్య శిబిరాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఉచిత వైద్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## పంటల బీమా చేయించుకోవాలి

**గడువు ఆగస్టు 31 వరకు పొడిగింపు..**
**మండల వ్యవసాయ అధికారి శశిధర్**




**సంగం ఆగస్టు 18 (వార్తాప్రభ ప్రతినిధి)** జంగాల కండ్రిగ మర్రిపాడు గ్రామాల్లో మంగళవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి శశిధర్ నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు వరి పంటలో వచ్చే చీడపీడలు వాటి నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున రైతులు తప్పనిసరిగా పంటల బీమా చేయించుకోవాలని సూచించారు.పంటల బీమా చేసుకునేందుకు గడువును ఈ నెల 31వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అగ్రి ఎక్స్‌పోకు తరలిరావాలి నెల్లూరులో బుధవారం నిర్వహించనున్న అగ్రి ఎక్స్‌పో కిసాన్ మేళాకు సంగం మండల రైతులు హాజరై ప్రయోజనం పొందాలని శశిధర్ సూచించారు. ప్రదర్శనలో అందుబాటులో ఉంచే ఆధునిక వ్యవసాయ పరికరాలను పరిశీలించి వాటి వినియోగం, ప్రయోజనాలపై అవగాహన పొందవచ్చన్నారు. అక్కడే అందుబాటులో ఉండే బ్యాంకు ప్రతినిధులను సంప్రదించి వ్యవసాయ పరికరాల కొనుగోలుకు రుణ సదుపాయం పొందే అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మనోహర్ వీఏఏ భరద్వాజ్, రైతులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ చిరునారి తల్లి

**పిల్లల రక్షణపై అవగాహన కార్యక్రమం**
**పోక్సో యాక్ట్ లైంగిక నేరాల నియంత్రణపై అవగాహన కల్పించిన... ఎస్ఐ జిలాని**





**అనుమసముద్రంపేట ఆగష్టు 18 (వార్తాప్రభ ప్రతినిధి)** ఏఎస్ పేట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సాక్షి టీమ్ సహకారంతో ఠాగూర్ పాఠశాల నందు విద్యార్థులకు పిల్లల రక్షణ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ఫోక్సో యాక్ట్ మరియు బాలలపై జరిగే లైంగిక నేరాల నివారణపై అనుమసముద్రంపేట ఎస్సై ఎస్కే జిలాని వారి సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలు తమ శరీరానికి సంబంధించిన వ్యక్తిగత హక్కులు గోప్యత గురించి తెలుసుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు.ఎవరైనా తమను అసౌకర్యానికి గురిచేసే విధంగా తాకినా, ప్రవర్తించినా వెంటనే "నో" అని చెప్పి అక్కడి నుంచి దూరంగా వెళ్లి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మరియు అన్ సేఫ్ టచ్ మధ్య తేడాలను సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు.ఎవరైనా భయపెట్టినా బెదిరించినా లేదా ఈ విషయాన్ని ఎవరికీ చెప్పవద్దని ఒత్తిడి చేసినా భయపడకుండా వెంటనే నమ్మకమైన పెద్దలకు తెలియజేయాలని సూచించారు.అలాగే ఫోక్సో యాక్ట్ కింద బాలబాలికలకు కల్పిస్తున్న చట్టపరమైన రక్షణ పిల్లలపై లైంగిక వేధింపులు మరియు ఇతర నేరాల విషయంలో తీసుకునే చట్టపరమైన చర్యల గురించి అవగాహన కల్పించారు.పిల్లలు మొబైల్ ఫోన్లు సోషల్ మీడియా మరియు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోకూడదని సూచించారు."పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత.పిల్లలు తమకు ఎదురయ్యే సమస్యలను భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులతో పంచుకునేలా సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాలి" అని సబ్ ఇన్స్పెక్టర్ జిలాని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఠాగూర్ పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు సాక్షి టీమ్ సభ్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.బాలల రక్షణపై అవగాహన పెంచేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని పోలీసు అధికారులు తెలిపారు.

## ఆటో డ్రైవర్ల మధ్య రచ్చ

**మచిలీపట్నం బస్టాండ్ సెంటర్లో రెండు ఆటో యూనియన్ల మధ్య ఘర్షణ.**



**మచిలీపట్నం ఆగస్టు 18:(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం మంగళవారం బస్టాండ్ సెంటర్లో ఆటో డ్రైవర్ల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. సేకరించిన సమాచారం ప్రకారం మచిలీపట్నం మంగినపూడి బీచ్ వద్ద నుండి ప్రతిరోజు దాదాపు 100కు పైగా ఆటోలు కిరాయికి సర్వీస్ నడుపుతూ ఉంటారు..ఈ సర్వీస్ లో భాగంగా కోనే సెంటర్ నుండి చిలకలపూడి సెంటర్ వరకు ప్రతి సెంటర్లో ప్రయాణికులను ఎక్కించుకుంటారు. ఈ నేపథ్యంలో బస్టాండ్ సెంటర్లో ఆటో ఆపుతున్నారని బస్టాండ్ సెంటర్లోని ఆటో యూనియన్ నాయకులు రూరల్ ఆటో డ్రైవర్లతో ఘర్షణకు దిగారు.. ఇరువురి మధ్య కాసేపు వాగ్వాదం జరిగింది.. గతంలో అనేకమార్లు బస్టాండ్ ఆటో యూనియన్ ఆటో డ్రైవర్లు, రూరల్ డ్రైవర్లపై ఘర్షణ పడుతూ దాడికి ప్రయత్నించారని రూరల్ ఆటో డ్రైవర్లు తమ ఆవేదన వ్యక్తం చేశారు. తమ జరుగుతున్న అన్యాయాన్ని రూరల్ ఆటో డ్రైవర్లు చిలకలపూడి పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## జీవిత సాఫల్య పురస్కారం అందుకున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి



ఈ సందర్భంగా సామాజిక సేవ చేసేటువంటి వారికి తిరుపతి జిల్లా మనవడు డాక్టర్ కావూరి శ్రీనివాస శర్మ వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పైడి అంకయ్య చేతులమీదుగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్, బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారికి జీవిత సాఫల్య పురస్కారం అందించారు. అనంతరం బి యస్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛందంగాసేవ చేస్తున్నటువంటి అనాథ శవాలకు అంత్యక్రియలు ఆసరాలేని అవ్వ తాతలకు ఆసుపత్రిలో చేర్పించి వైద్యం చేపించడం ఆశ్రమాలలో చేర్పించడం మరియు కొన్ని సేవలు చేస్తున్న నన్ను గుర్తించి జీవిత సాఫల్య పురస్కారం అందించిన వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పైడి అంకయ్యకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఆగస్టు 15వ తేదీ మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ప్రశంసా పత్రం అందించిన విషయం అందరికీ తెలిసినదే అవార్డ్ అందుకున్న సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు స్నేహితులు గిద్దలూరు బద్వేల్ తాలూకా ప్రజలు అభినందనలు తెలిపారు.

## విద్యార్థులకు శాసనసభ పనితీరుపై ప్రత్యక్ష అవగాహన





**గన్నవరం, ఆగస్టు 18:(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర శాసనసభ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించేందుకు వివిధ ప్రాంతాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులు అసెంబ్లీకి తరలివచ్చారు. సభ జరిగే తీరు, ప్రజాప్రతినిధుల చర్చలు, శాసనసభ వ్యవహారాలను ప్రత్యక్షంగా తిలకించడం ద్వారా ప్రజాస్వామ్య ప్రక్రియపై విద్యార్థులకు అవగాహన పెంపొందే అవకాశం లభించింది.ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కె. రఘురామకృష్ణంరాజు, ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అసెంబ్లీ ప్రాంగణంలో ఉన్న విద్యార్థులను ఆప్యాయంగా పలకరించారు. విద్యార్థులు ఏయే ప్రాంతాల నుంచి వచ్చారో అడిగి తెలుసుకోవడంతో పాటు, ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభ పాత్ర, ప్రజా సమస్యలపై చర్చలు, చట్టాల రూపకల్పన వంటి అంశాలపై వారితో ముచ్చటించారు.శాసనసభ కార్యకలాపాలను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కల్పించడం ద్వారా విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ వ్యవస్థపై మరింత అవగాహన పెంపొందుతుందని వారు పేర్కొన్నారు.

## నిరుద్యోగుల నమ్మకాన్ని వమ్ము చేశారు

**● లోకేశ్‌కు మంత్రి పదవిలో కొనసాగేందుకు నైతిక అర్హత లేదు ● చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే సీబీఐ విచారణకు అంగీకరించాలి ● వైఎస్సార్‌టీయూసీ స్టేట్ జనరల్ సెక్రటరీ అనగాని రవి**



**గన్నవరం;ఆగస్టు 18:(వార్తా ప్రభ ప్రతినిధి)**చంద్రబాబు ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ రాష్ట్ర చరిత్రలో కనీవిని ఎరుగని మెగా స్కామ్ అని వైఎస్సార్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గన్నవరం ఎంపీపీ అనగాని రవి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. లక్షలాది మంది నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటమాడారని, ఉద్యోగమే లక్ష్యంగా నెలల తరబడి చదివి, పరీక్షలు రాసిన అభ్యర్థుల ఆశలను అడియాశలు చేశారని అన్నారు. డీఎస్సీపై ఉన్న నమ్మకాన్ని దెబ్బతీసి రాష్ట్రంలోని పరీక్షల వ్యవస్థనే అస్తవ్యస్తం చేశారని ధ్వజమెత్తారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. డీఎస్సీ అంటే లక్షలాది మంది యువతకు ఒక ఉద్యోగ పరీక్ష మాత్రమే కాదని.. వారి కుటుంబాల భవిష్యత్తుతో ముడిపడిన వ్యవస్థ అని అన్నారు. అలాంటి కీలకమైన నియామక ప్రక్రియను ఇంత గందరగోళంగా, అనుమానాస్పదంగా నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రశ్నాపత్రం తయారీ, అప్‌లోడ్ వంటి అత్యంత గోప్యమైన ప్రక్రియల్లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ప్రమేయం ఉండటం, పరీక్షల నిర్వహణ వ్యవస్థలో పనిచేసిన వ్యక్తికి అదే పరీక్షల్లో టాప్ ర్యాంకులు రావడం వంటి అంశాలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.టాప్ ర్యాంకు వచ్చిన వ్యక్తికి ఉద్యోగం ఎందుకు ఇవ్వలేదు? అతడి వివరాలు ఎందుకు కనిపించకుండా పోయాయి? మెరిట్ జాబితాలు ఎందుకు బహిరంగంగా పెట్టలేదు? మార్కులు, కటాఫ్‌లు ఎందుకు ప్రకటించలేదు? 1:1 పద్ధతిలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు పిలిచి, అన్నీ సక్రమంగా ఉన్న అభ్యర్థులకు ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదు? అని నిలదీశారు.స్పోర్ట్స్ కోటా పేరుతో మరో దారుణమైన వ్యవహారానికి తెరతీశారని అనగాని రవి ఆరోపించారు. డీఎస్సీ, టెట్ పరీక్షలు రాయకుండానే.. పతకాలు సాధించకపోయినా కేవలం పాల్గొన్న సర్టిఫికెట్లతో టీచర్ ఉద్యోగాలు ఇచ్చే విధంగా నిబంధనలు మార్చడం ఎవరికి ప్రయోజనం చేకూర్చడానికి? అని ప్రశ్నించారు. నిజమైన జాతీయ స్థాయి క్రీడాకారులు ఉద్యోగాల కోసం తిరుగుతుంటే.. కేవలం పార్టిసిపేషన్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు ఇవ్వడం క్రీడాకారులను అవమానించడమేనన్నారు."ఇన్ని ప్రశ్నలు లేవనెత్తుతున్నా ప్రభుత్వం ఒక్కదానికి కూడా సరైన సమాధానం చెప్పడం లేదు. ఎదురు దాడి చేయడం, విమర్శలను అణచివేయడం తప్ప నిజాలను బయటపెట్టే ప్రయత్నం కనిపించడం లేదు. ఇది కేవలం డీఎస్సీ అభ్యర్థుల సమస్య కాదు. రేపు ఏ ప్రభుత్వ ఉద్యోగ పరీక్ష రాసినా తమ ప్రతిభకు న్యాయం జరుగుతుందన్న నమ్మకాన్నే ప్రభుత్వం నాశనం చేసింది" అని మండిపడ్డారు.డీఎస్సీ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వ విచారణతో నిజాలు బయటకు రావని, సీబీఐతో స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా సమగ్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రశ్నాపత్రం తయారీ నుంచి తుది నియామకాల వరకు ప్రతి దశను విచారించాలని కోరారు."లక్షలాది మంది యువత జీవితాలను ప్రభావితం చేసిన ఈ వ్యవహారానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ బాధ్యత వహించాలి. శాఖలో ఇంత పెద్ద గందరగోళం జరిగి, అభ్యర్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిన తర్వాత కూడా పదవిలో కొనసాగడానికి నైతిక హక్కు లేదు. వెంటనే విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలి. అప్పుడే నిరుద్యోగ యువత పట్ల ప్రభుత్వానికి కనీస బాధ్యత ఉందని భావిస్తాం" అని అనగాని రవి స్పష్టం చేశారు.డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌టీయూసీ అండగా ఉంటుందని, అవసరమైతే న్యాయపోరాటంతో పాటు ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

### ఉత్తమ అధికారులకు ఘన సత్కార సన్మానాలు

**ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు**



**విన్నపేట ఆగస్టు 18:(వార్తా ప్రభ ప్రతినిధి)** తిరువూరు రెవెన్యూ డివిజన్ అధికారి కుమార్, ఎంపీడీవో చిన్న రాట్నాలు మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి లు ఆగస్టు 15 సందర్భంగా విశిష్ట సేవలు అందించినందుకు గాను ఉత్తమ పురస్కార అవార్డులు సాధించిన విషయం సర్వత్రా తెలిసిందే. ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు( బుడ్డయ్య) పట్టు శాలువాలతో సుగంధ పరిమళాలు వెదజల్లే పూలదండలతో ఘన సన్మానంలు నిర్వహించారు.

## నాగబాబు కు చెరుకుమల్లి సురేష్ శుభాకాంక్షలు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 18(వార్తా ప్రభ ప్రతినిధి):**రాష్ట్ర ఏపీ -గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ గా కీలక బాధ్యతలు చేపట్టిన జనసేన పార్టీ నాయకులు మరియు ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు కు ఆ పార్టీ కొండపల్లి పట్టణ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం నాగబాబును మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రజాసేవలో ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, రాష్ట్ర అభివృద్ధికి తన సేవలను అందించాలని ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణ, హరితాభివృద్ధి, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు సమర్థవంతంగా ముందుకు సాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నాగబాబు కు శుభాకాంక్షలు తెలిపారు.

## దేశ సరిహద్దు సైనికులకు రాఖీలు పంపిన 'క్రాంతి హైస్కూల్' విద్యార్థులు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 18(వార్తా ప్రభ ప్రతినిధి):**రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని క్రాంతి హైస్కూల్ విద్యార్థులు దేశభక్తిని, సామాజిక బాధ్యతను చాటుకున్నారు. మన దేశ సరిహద్దుల్లో నిరంతరం పహారా కాస్తూ, ప్రజలకు రక్షణ కల్పిస్తున్న బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ సైనికులకు విద్యార్థులు తమ స్వహస్తాలతో ప్రత్యేకంగా తయారు చేసిన రాఖీలను, శుభాకాంక్షల లేఖలను పంపించారు. మంగళవారం స్థానిక పోస్టాఫీస్ ద్వారా కొరియర్ చేశారు.పండుగల సమయంలో తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ, దేశ సేవలో నిమగ్నమయ్యే జవాన్ల త్యాగాలను కొనియాడుతూ విద్యార్థులు ఎంతో సృజనాత్మకతతో ఈ రాఖీలను రూపొందించారు. సైనికుల సేవలను స్మరించుకుంటూ, వారి మనోధైర్యాన్ని పెంచేలా ఆప్యాయతతో కూడిన లేఖలను కూడా రాఖీలతో పాటు జతపరిచారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మురళీమోహన్ మాట్లాడుతూ...విద్యార్థులు కనబరిచిన సృజనాత్మకతను, వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయుల ను మరియు తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం




**చేజర్ల ఆగస్టు 18 (వార్తాప్రభ)** ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు నెల్లూరు జిల్లా దిశ ఆదేశాల మేరకు లింకు వర్కర్స్ స్కీం వారి ఆధ్వర్యంలో ఆత్మకూరు శశికళ అధ్యక్షతన మండలంలోని ఏటూరు నెర్నూరు ఆదురుపల్లి చిత్తలూరు చేజర్ల యనమదల మడపల్లి గ్రామాలలో ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై సమగ్ర విస్తృత ప్రచారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ హెచ్ఐవి ఎస్టీఐ టిబి హెపటైటిస్ బి గురించి వాటి యొక్క లక్షణాలు గురించి మరియు టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి హెచ్ఐవి యాక్ట్ 2017 గురించి యువతకు గ్రామస్తులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చేజర్ల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మెహతాబ్ మరియు జోనల్ సూపర్వైజర్ ఎస్.కె మున్ని ఆయా గ్రామాల్లోని ఆశావర్కర్లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ పై వీడియో కాన్ఫరెన్స్



**సంగం ఆగస్టు 18 (వార్తాప్రభ ప్రతినిధి)** సంగం ఎంపీడీవో కార్యాలయంలో ఓటర్ల జాబితా ఎస్ఐఆర్ నోటీసుల జనరేషన్‌పై ఆర్డీఓ పావని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల తుది జాబితా రూపకల్పన నోటీసుల జారీ విధానంపై అధికారులకు విస్తృత అవగాహన కల్పించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలు సాంకేతిక ఇబ్బందులు వివిధ సందేహాలపై చర్చించారు.బీఎల్ఓలు తమ సమస్యలను ఆర్డీఓ పావని దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత అధికారులు తగిన సూచనలు, సమాధానాలు అందించి సందేహాలను నివృత్తి చేశారు.విచారణ ప్రక్రియను మరింత సులభతరం చేసి సమయానికి పూర్తి చేసేందుకు అవసరమైన సర్టిఫికేట్లను ముందుగానే సేకరించి సిస్టమ్‌లో అప్‌లోడ్ చేసి సిద్ధంగా ఉంచాలని ఆర్డీఓ సూచించినట్లు సంగం తహసీల్దార్ సారంగపాణి తెలిపారు.ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు బీఎల్ఓలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సంగం మండలంలో ఈ విధానాన్ని ఇప్పటికే సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. బిఎల్ఓలు కూడా అధికారుల సూచనలను పాటిస్తూ పనులను వేగవంతంగా పారదర్శకంగా పూర్తి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ సారంగపాణి ఎంపీడీఓ షాలెట్ బి ఎల్ ఓ లు పాల్గొన్నారు.

# శ్రీసిటీలో చోరీ యత్నం భగ్నం.. దుండగుల పరారీ



**శ్రీసిటీ, ఆగస్టు 18:(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీసిటీలో భారీ చోరీకి దుండగులు చేసిన యత్నాన్ని భద్రతా సిబ్బంది, పోలీసులు అప్రమత్తతతో భగ్నం చేశారు. ఈ నెల 17వ తేదీ తెల్లవారుజామున 2 గంటల సమయంలో శ్రీసిటీ కోల్మన్ కంపెనీ ప్రాంగణంలో ఈ ఘటన చోటుచేసుకుంది.శ్రీసిటీ డీఎస్పీ బీవీ శ్రీనివాసులు తెలిపిన వివరాల మేరకు.. గస్తీలో ఉన్న శ్రీసిటీ భద్రతా సిబ్బంది కోల్మన్ కంపెనీ వద్ద అనుమానాస్పద కదలికలను గుర్తించారు. వెంటనే అప్రమత్తమై శ్రీసిటీ పోలీసులకు సమాచారం అందించారు. శ్రీసిటీ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రియాంక సహకారంతో చోరీ యత్నాన్ని అడ్డుకుని, దుండగులను పట్టుకునేందుకు చర్యలు చేపట్టారు.పోలీసులు, శ్రీసిటీ గస్తీ సిబ్బంది వెంటపడటంతో దుండగులు స్విఫ్ట్ డిజైర్ కారులో అక్కడి నుంచి పరారయ్యారు. కడూరు క్రాస్ సమీపంలో కారును వదిలి దుండగులు పరారయ్యారు. పోలీసులు కారును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని డీఎస్పీ బీవీ శ్రీనివాసులు తెలిపారు.అప్రమత్తతతోనే చోరీ యత్నం భగ్నం : చోరీ యత్నాన్ని సకాలంలో గుర్తించి అడ్డుకున్న శ్రీసిటీ గస్తీ, పోలీసు బృందాలను శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి అభినందించారు. పరిశ్రమలు, ఉద్యోగులు, ఆస్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.శ్రీసిటీ సెక్యూరిటీ అధికారి వై. రమేష్ మాట్లాడుతూ.. పోలీసు శాఖతో సమన్వయంతో భద్రతా బృందాలు నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తున్నాయని, భద్రతా చర్యలను మరింత బలోపేతం చేస్తున్నామని వెల్లడించారు.

# వార్తా ప్రభ కథనానికి స్పందించిన మున్సిపల్ కమిషనర్




**జగ్గయ్యపేట ఆగస్టు 18 (వార్తా ప్రభ)** గతవారం వార్తా ప్రభ దినపత్రికలో బురద దోమలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు అనే కథనానికి మున్సిపల్ కమిషనర్ స్పందించారు. సోమవారం నాడు మున్సిపల్ సిబ్బందిని పంపించి ఫేమస్ బేకరీ పక్కనుండి సీతారాంపురం రోడ్లోకి వెళ్లే మూలమలుపులో ఉన్న బురద నీటిని తొలగించి. దోమల నియంత్రణకు బ్లీచింగ్ చల్లించి. ప్రజలకు కలిగిన అసౌకర్యాన్ని పరిష్కరించారు. దీనిపై స్పందించిన ప్రజలు వార్తా ప్రభ దినపత్రికకు కమిషనర్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

# బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు..

## బీసీ నాయకత్వాన్ని బలోపేతం చేసే చారిత్రాత్మక నిర్ణయం: గొల్ల నరసింహ యాదవ్




**తిరుపతి :ఆగస్టు 18:(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బీసీల రాజకీయ సాధికారతకు దోహదపడుతుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ అన్నారు. మంగళవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు బీసీల తరపున కృతజ్ఞతలు తెలిపారు.పంచాయతీలు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు తదితర స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థల్లో 33.1 శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా నిర్ణయం తీసుకోవడం బీసీ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించడం వల్ల సుమారు 16,800 పదవులను బీసీలు కోల్పోయారని నరసింహ యాదవ్ ఆరోపించారు. టీడీపీ ఆ సమయంలో రిజర్వేషన్ల పరిరక్షణ కోసం పోరాటం చేసినప్పటికీ అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఘనత టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావుకే దక్కుతుందని ఆయన తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల్లో 20 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు, బీసీలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించేందుకు ఎన్టీఆర్ చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తుచేశారు. నారా చంద్రబాబు నాయుడు కూడా బీసీల సంక్షేమం, రాజకీయ సాధికారతకు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో బీసీల సమస్యలను తెలుసుకుని, అధికారంలోకి వచ్చిన వెంటనే 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. బీసీ, ఎస్సీ వర్గాలకు ఎమ్మెల్సీ పదవుల్లో ప్రాధాన్యత కల్పించడం కూడా సామాజిక న్యాయానికి నిదర్శనమన్నారు.బీసీల ఆత్మగౌరవాన్ని పెంచేలా, రాజకీయంగా ఎదిగేలా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని రాష్ట్రంలోని బీసీలంతా స్వాగతిస్తున్నారని గొల్ల నరసింహ యాదవ్ తెలిపారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్‌లకు బీసీల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# గల్లంతైన ఏడుగురు మత్స్యకారుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాం.

- కోస్ట్‌గార్డ్, నేవీ, మెరైన్ పోలీసులతో సమన్వయంతో సహాయక చర్యలు ముమ్మరం చేశాం.
- కుటుంబ సభ్యులు ఆందోళన చెందవద్దు
- జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్



**అమలాపురం ఆగస్టు 18:(వార్తా ప్రభ ప్రతినిధి)**ఓడలరేవు ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నుంచి సముద్రంలో చేపల వేటకు వెళ్లి గల్లంతైన ఏడుగురు మత్స్యకారుల ఆచూకీ కోసం చేపడుతున్న గాలింపు, సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ నందు నిర్వహించిన పత్రికా సమావేశంలో వివరాలు వెల్లడించారు.జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ మాట్లాడుతూ, గల్లంతైన ఏడుగురు మత్స్యకారుల ఆచూకీ కోసం అధికార యంత్రాంగం అన్ని విధాలా ముమ్మర చర్యలు చేపట్టిందన్నారు. ఇండియన్ కోస్ట్‌గార్డ్, మెరైన్ పోలీస్, సివిల్ పోలీస్, మత్స్యశాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ సముద్రంలో గాలింపు, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.ఆగస్టు 3వ తేదీ సాయంత్రం ఏడుగురు మత్స్యకారులు 'మీా 135' రిజిస్ట్రేషన్ నంబర్ గల సుమారు 12 మీటర్ల పొడవైన బోటులో ఓడలరేవు నుంచి సముద్రంలోకి వేటకు వెళ్లారని తెలిపారు. సాధారణంగా 12 రోజుల వేట అనంతరం ఆగస్టు 15 లేదా 16 తేదీల్లో తిరిగి రావాల్సి ఉండగా, ఆగస్టు 5వ తేదీ వరకు కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడినట్లు వివరించారు. అనంతరం వారి నుంచి ఎలాంటి సమాచారం అందకపోవడంతో గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.బోటులో విహెచ్ఎఫ్ సెట్ ఉన్నప్పటికీ ట్రాన్స్‌పాండర్ లేదని, తీరం నుంచి సుమారు 120 నుంచి 150 కిలోమీటర్ల దూరంలో లాంగ్ వాయేజ్‌కు వెళ్లిన నేపథ్యంలో గాలింపు పరిధిని విస్తరించినట్లు కలెక్టర్ తెలిపారు.కాకినాడ, విశాఖపట్నం పరిధిలో సముద్రంలో విధులు నిర్వహిస్తున్న ఇండియన్ కోస్ట్‌గార్డ్ నౌకలకు బోటుకు సంబంధించిన పూర్తి వివరాలను అందించి అప్రమత్తం చేసినట్లు చెప్పారు. ఇండియన్ నేవీతో కూడా సమన్వయం చేసుకుని గాలింపు చర్యలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు.మత్స్యకారులు ఈశాన్య లేదా వాయువ్య దిశగా వేటకు వెళ్లి ఉండే అవకాశం ఉన్నందున కాకినాడ, ఉప్పాడ తదితర తీర ప్రాంతాల్లోని మత్స్యకార సంఘాలు, ఆయా జిల్లాల మత్స్యశాఖ అధికారులను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. సముద్రంలో వేటకు వెళ్లిన ఇతర మత్స్యకార బోట్లకు కూడా గల్లంతైన బోటు వివరాలను తెలియజేసి, ఆచూకీ లభించిన వెంటనే అధికారులకు సమాచారం అందించాలని సూచించినట్లు పేర్కొన్నారు.

**పోలీస్ శాఖ అన్ని విధాలా సహకారం** ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మాట్లాడుతూ, గల్లంతైన ఏడుగురు మత్స్యకారుల ఆచూకీ కోసం పోలీస్ శాఖ తరపున అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అల్లవరం పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేశామని పేర్కొన్నారు.మత్స్యకారుల ఫోన్ నంబర్లకు సంబంధించిన కాల్ డేటా రికార్డులు , అందుబాటులో ఉన్న ఇతర సాంకేతిక సమాచారాన్ని విశ్లేషిస్తూ వారి ఆచూకీ గుర్తించేందుకు చర్యలు చేపడుతున్నామని ఎస్పీ తెలిపారు. మెరైన్ పోలీస్, కోస్ట్‌గార్డ్, మత్స్యశాఖ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ గాలింపు చర్యలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నామని చెప్పారు.మత్స్యకారుల కుటుంబ సభ్యులతో పోలీస్ అధికారులు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారని, వారి ఆచూకీ లభించే వరకు పోలీస్ శాఖ తరఫున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఎస్పీ రాహుల్ మీనా భరోసా ఇచ్చారు.

**కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలి** సముద్రంలో వేటకు వెళ్లే కొన్ని బోట్లు వాతావరణం, సముద్ర పరిస్థితులు, వేట పరిస్థితుల ఆధారంగా 15 నుంచి 20 రోజుల వరకు సముద్రంలోనే ఉండి తిరిగి వచ్చే సందర్భాలు ఉంటాయని మత్స్యశాఖ అధికారులు తెలిపారు. అయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండి గాలింపు చర్యలను వేగవంతం చేసిందని కలెక్టర్ పేర్కొన్నారు.రానున్న 2--3 రోజుల్లో మత్స్యకారుల ఆచూకీ లభించి వారు క్షేమంగా తిరిగి వస్తారనే ఆశాభావాన్ని అధికారులు వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు ఆందోళన చెందవద్దని, మత్స్యకారులను సురక్షితంగా తీసుకురావడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా భరోసా ఇచ్చారు.గాలింపు చర్యలకు సంబంధించిన తాజా సమాచారం, పురోగతిని ప్రతిరోజూ సాయంత్రం జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా మీడియా, ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.మత్స్యకారుల ఆచూకీ లభించే వరకు అన్ని శాఖలు సమన్వయంతో గాలింపు, సహాయక చర్యలను నిరంతరం కొనసాగించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మత్స్య శాఖ ఏడి కరుణాకర్, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి సిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రాల బాధితులతో చర్చలు జరిపిన తహశీల్దార్

- చలో అసెంబ్లీ పాదయాత్రను అడ్డుకునే ప్రయత్నం చేసిన స్థానిక పోలీసులు
- ఐదు రోజుల్లో నష్టపరిహారం సమస్య పరిష్కరిస్తామని ఆర్డీవో హామీ
- చలో అసెంబ్లీ పాదయాత్రకు తాత్కాలిక బ్రేక్





**మైలవరం:ఆగస్టు 18:(వార్తా ప్రభ ప్రతినిధి)**రహదారి విస్తరణ భాగంగా ఇల్లు, స్థలాలు కోల్పోయిన బాధితులు నష్టపరిహారం కోసం పదేళ్లుగా ఎదురుచూస్తున్నా అధికారుల్లో చలనం లేకపోవడంతో బాధితులు చలో అసెంబ్లీ పాదయాత్రకు సిద్ధమాయ్యారు. మంగళవారం ఉదయం బాధితులు చేపట్టిన చలో అసెంబ్లీ పాదయాత్రకు పోలీసులు అడ్డంకున్నారు.దీంతో అధికారుల హామీతో బాధితులు పాదయాత్రను తాత్కాలికంగా వాయిదా వేశారు.2016లో మైలవరం,నూజివీడు రహదారి విస్తరణ పనుల్లో భాగంగా వెల్వడం, చంద్రాల గ్రామాల్లో సుమారు 134 మంది నివాస గృహాలను కోల్పోయారు. వెల్వడం గ్రామానికి చెందిన 50 మందికి గత ఏడాది నష్టపరిహారం అందగా, చంద్రాలలో 74 మందికి, వెల్వడంలో మరో 10 మందికి ఇప్పటికీ పరిహారం అందలేదు.నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ బాధితులు మైలవరం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఈ నెల 17 తేదీ సోమవారం నిరాహార దీక్ష చేపట్టారు.ఈ దీక్షకు సీపీఎం నాయకులు సంఘీభావం తెలిపారు. సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు మంగళవారం మైలవరం నుంచి అసెంబ్లీ వరకు పాదయాత్ర చేపట్టాలని బాధితులు నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.దీంతో పోలీసులు ఉదయం నుంచే వెల్వడం, చంద్రాల గ్రామాలకు చేరుకుని బాధితులను పాదయాత్రకు వెళ్లకుండా అడ్డుకున్నారు.ఈ నేపథ్యంలో తహసీల్దార్ అబ్దుల్ దరియా, ఎస్ఐ సుధాకర్, సీఐ కిషోర్ బాబు బాధితులు, సీపీఎం మండల కార్యదర్శి సుధాకర్‌తో పలుమార్లు చర్చించారు. తహసీల్దార్ ఆర్డీవో వి.శ్రీనివాస్‌కు ఫోన్‌లో పరిస్థితిని వివరించగా, ఆర్డీవో బాధితులతో మాట్లాడారు.ఆర్డీవో ఇచ్చిన సమాధానంపై సంతృప్తి చెందని బాధితులు పాదయాత్రకు సిద్ధమవగా పోలీసులు మరోసారి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ శాంతియుతంగా తమ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందు కు ప్రయత్నిస్తున్న బాధితులను అడ్డుకోవడం సమంజసం కాదన్నారు.అనంతరం సీఐ కిషోర్ బాబు బాధితులు, సీపీఎం నాయకులతో చర్చించి తహసీల్దార్ ద్వారా ఆర్డీవోతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని సూచించారు. పరిస్థితిని తెలుసుకున్న ఆర్డీవో శ్రీనివాస్ ఐదు రోజుల సమయం ఇవ్వాలని, సమస్యను పరిష్కరిస్తామని ఫోన్‌లో హామీ ఇచ్చారు. దీంతో చలో అసెంబ్లీ పాదయాత్రను వాయిదా వేశారు.అధికారుల హామీ మేరకు పాదయాత్రను వాయిదా వేస్తున్నామని సీపీఎం మండల కార్యదర్శి సుధాకర్ తెలిపారు. ఐదు రోజుల్లో నష్టపరిహారం చెల్లించకపోతే మరోసారి చలో అసెంబ్లీ పాదయాత్ర చేపడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు అనిల్, శివప్రసాద్, బాధితులు పాల్గొన్నారు.

# మునేరు ఆయకట్టుకు నిధులు మంజూరు చేయాలని అసెంబ్లీలో కోరిన శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య .




**జగ్గయ్యపేట ఆగస్టు 18 (వార్తప్రభ)**మునేరు ఆయకట్టుకు నిధులు మంజూరు చేయాలని సోమవారం నాడు అసెంబ్లీలో కోరిన శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య. నియోజకవర్గం లోని వత్సవాయి మండలం పరిధిలోని పోలంపల్లి ప్రాజెక్టు గత ప్రభుత్వ కాలంలో చేసిన తప్పిదాల వలన సరైన డిజైన్ లేకుండా నిర్మించబడిందని, దాని ఫలితంగా ఆ ప్రాజెక్టు కింద ఉన్న 26 గ్రామాల రైతులకు సాగునీరు సక్రమంగా అందక ఏళ్ల తరబడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన సభ దృష్టికి తీసుకువచ్చారు. రైతులు పడుతున్న ఈ కష్టాలను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత ప్రభుత్వం చొరవ తీసుకుని ఆ ప్రాజెక్టు డిజైన్‌ను సమూలంగా మార్పు చేసి, సంబంధిత అన్ని శాఖల ద్వారా అవసరమైన సాంకేతిక అనుమతులను పొందడం జరిగిందని, ప్రస్తుతం నిధులు విడుదల చేయడం ఒక్కటే మిగిలి ఉందని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య వివరించారు.ఇటీవల ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లాలోని అందరి శాసన సభ్యులతో సమావేశమై, ఆయా నియోజకవర్గాల్లోని ఫైనాన్స్, నాన్–ఫైనాన్స్ సమస్యలపై సమగ్రంగా చర్చించి, ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులను గుర్తించాలని కోరిన సందర్భంగా, పోలంపల్లి ప్రాజెక్టు జగ్గయ్యపేట నియోజకవర్గంలోని రైతులకు అత్యంత కీలకమైనదని, దీనికి తక్షణమే నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని శాసన సభ్యులు స్పష్టం చేశారు.రైతుల దీర్ఘకాలిక సమస్యను దృష్టిలో ఉంచుకుని, పోలంపల్లి ప్రాజెక్టుకు తక్షణమే నిధులు కేటాయించి, ఆయకట్టు రైతులకు న్యాయం చేయాలని శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఈ రోజు అసెంబ్లీ సభ ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని మరోసారి కోరారు.

# కొండపల్లిలో ముమ్మురంగా ఇంటింటికి తెలుగుదేశం

## ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తున్న టిడిపి శ్రేణులు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 18(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ముమ్మురంగ సాగుతుంది. మంగళవారం కొండపల్లి ఎస్టీ కాలనీలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు.సంక్షేమం, అభివృద్ధి సమానంగా పాటిస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్న ఘనత కూటమి ప్రభుత్వందని, ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశంలోని ఆదర్శంగా నిలిచాలని తెలిపారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య. ఈ కార్యక్రమంలో జరుగుతున్న మంచిని ప్రజలకు వివరించాలని ఆ బాధ్యతను కార్యకర్తలు కూడా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు,మేడ శ్రీనివాస్, కొండపల్లి మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కరిమికొండ బాలాజీ,వాసు సొసైటీ డైరెక్టర్ రాగల జమలయ్య. మేడ శ్రీనివాసరావు మైనార్టీ నాయకులు అప్సర్, మేడ ప్రభాకర్ మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రికల్ రంగంలోనూ ఏఐ ప్రాధాన్యత పెరిగింది




**విజయవాడ పశ్చిమ ఆగస్టు 18 :(వార్త ప్రభ ప్రతినిధి)** ఎలక్ట్రికల్ రంగంలోనూ ఆర్టిఫిషియల్ ఇంటలెజెన్స్ ప్రాధాన్యత పెరిగిందని సీటూసీ టెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ కౌన్సిలర్ బీ జిగీషా అన్నారు. పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో 'ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో ఏఐ వినియోగం -- అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు' అంశంపై ఆ కళాశాల సెమినార్ హాల్‌లో మంగళవారం సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన బీ జిగీషా మాట్లాడుతూ ఎలక్ట్రికల్ ఇజనీరింగ్‌లో ఏఐకి పెరుగుతున్న ప్రాధాన్యత ద్వారా భవిష్యత్‌లో అవసరమయ్యే సాంకేతిక పరిజ్ఞానంపై నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో ఏఐని సమర్థవంతంగా వినియోగించటం వలన ఆధునిక పారిశ్రామిక అవసరాలను తీర్చటానికి అవకాశముంటుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శరవణకుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు వారివారి రంగాల్లో చోటు చేసుకుంటున్న మార్పులపై అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ ఎన్ రాజేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే గేటు బాధితులకు ప్రత్యామ్నాయం చూపాలి



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 18(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి ఆర్సిఎం రైల్వే గేటు దళితుల నివాసాల తొలగింపు తగదని, వెంటనే వారికి ప్రత్యామ్నాయం చూపాలని డిమాండ్ చేశారు సిపిఎం నాయకులు.రైల్వే గేటు వద్ద రోడ్డు ఇరువైపుల 50 యేళ్ళ నుంచి నివాసం ఉంటున్న దళితులకు ప్రత్యామ్నాయం చూపకుండా ఇళ్ళు తోలగించోద్దని , దళితులపై మున్సిపల్ అధికారుల బెదిరింపులు దుర్మార్గమని , అభివృద్ధికి రైల్వే గేట్ రోడ్డు వద్ద నివాసం ఉన్న దళితులు వ్యతిరేకం కాదని, ప్రత్యామ్నాయం చూపకుండా తొలగించటాన్ని మాత్రమే వ్యతిరేకం అని, రైల్వే గేటు నివాసులు సిపిఎం కొండపల్లి పట్టణ కమిటీ ఉమ్మడిగా ప్రకటన వ్యక్తం చేశారు.మున్సిపల్ అధికారులు రెవిన్య విద్దూరం అన్నారు. తక్షణమే ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ , ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో , మున్సిపల్ కమిషనర్ , మైలవరం ఎమ్మెల్యే వసంత గార్లు స్పందించి రైల్వే గేటు వద్ద నివాసం ఉంటున్న దళితులకు ప్రత్యామ్నాయం చూపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం గా రైల్వే గేటు వద్ద నివాసం ఉంటున్న దళితులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ సి హెచ్ శ్రీనివాస్, కొండపల్లి పట్టణ కార్యదర్శి యం మహేష్, కమిటీ సభ్యులు ఎస్ కె బాషా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానానికి వెండి పంచపాత్ర వితరణ



**జగ్గయ్యపేట ఆగస్టు 18(వార్తప్రభ)** స్థానిక శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా మంగళవారం భక్తిశ్రద్ధల నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు – శ్రీదేవి దంపతులు స్వామివారి నిత్య కైంకర్యాల నిమిత్తం 193 గ్రాముల వెండి పంచపాత్రను దేవాలయానికి వితరణగా సమర్పించారు.?ఈ వెండి పంచపాత్రను దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీమాన్ శ్రీరంగం శ్రీనివాసాచార్యుల వారికి దంపతులు సభక్తికంగా అందజేశారు. వితరణ సమర్పించిన అనంతరం, అర్చకులు కర్లపాటి వెంకట శ్రీనివాసరావు – శ్రీదేవి దంపతులకు స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అర్చనలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు.కాగా ఈ కార్యక్రమంలో అల్లి రవిచంద్ర , రాయపూడి వెంకటేశ్వర రావు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

# పోలీసు జీపును తగులబెట్టిన కేసులో యిరువురికి జైలుశిక్ష

**విజయవాడ లీగల్, ఆగస్టు 18:(వార్తా ప్రభ ప్రతినిధి)**గిద్దలూరు పోలీసుస్టేషన్‌లోని పోలీసు జీపును తగలబెట్టిన కేసులో యిరువురు నిందితులకు రెండు సెక్షన్ల క్రింద ఒక్కొక్క సెక్షన్ ప్రకారం సంవత్సరము జైలుశిక్షతోపాటు ఒక్కొక్కరికి రెండు సెక్షన్లలో ఒక్కొక్క సెక్షన్ క్రింద 3వేలు చొప్పున జరిమానా విధిస్తూ యం.పి., యం.ఎల్.ఎ. కోర్టు న్యాయమూర్తి ఎ.అనిత మంగళవారం తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళితే.. 2014 జూలై 1వ తేదీన అప్పటి గిద్దలూరు శాసనసభ్యులు, ప్రస్తుతం టిడిపి శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి, అతని సోదరుడు కృష్ణకిషోర్‌రెడ్డితో సహా 21 మంది అనుచరులు కలసి పోలీసుస్టేషన్‌పై దాడిచేశారు. దాడిలో పోలీసుస్టేషన్‌లో వున్న పోలీసు జీపును తగులబెట్టారు. గిద్దలూరు పోలీసులు ఐపిసి 435 రెడ్‌విత్ 149, సెక్షన్ 4 ఆఫ్ పిడిపిపి యాక్టు క్రింద 21 మందిపై కేసు నమోదుచేశారు. అనంతరం విజయవాడలోని యంపి, యంఎల్ఎ న్యాయస్థానంలో నిందితులను హాజరుపరిచారు. ప్రాసిక్యూషన్ తరపున ఎపిపి తల్లాప్రగడ సుబ్బారావు వాదనలు వినిపించగా, డిఫెన్స్ తరపున సీనియర్ న్యాయవాది గొట్టిపాటి రామకృష్ణప్రసాద్ వాదనలు వినిపించారు. కేసు విచారణలో ఉండగా ముగ్గురు నిందితులు మరణించగా, మిగిలిన 18 మందిలో 16 మందిని నిర్దోషులుగా న్యాయస్థానం పేర్కొంది. మిగిలిన ఎ12 సయ్యద్ షానిషావలీ, ఎ13 పాలగుళ్ళ చినశ్రీనివాసరెడ్డిలపై మోపబడిన నేరం రుజువుకావడంతో రెండు సెక్షన్ల క్రింద యిరువురికి ఒక సంవత్సరంపాటు జైలుశిక్ష, రెండు సెక్షన్ల క్రింద ఒక్కొక్కరికి 3 వేలు చొప్పున జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చింది.

# గుడివాడలో ఉత్సాహంగా సాగుతున్న "ఇంటింటికి తెలుగుదేశం" ప్రచార కార్యక్రమం

● విజయవంతంగా 23వ రోజుకు చేరిన ఇంటింటికీ తెలుగుదేశం..



35వ వార్డులో క్లస్టర్ ఇన్చార్జి పంచుమర్తి శ్రీనివాసరావు సారధ్యంలో..

**గుడివాడ,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ చేపట్టిన 45 రోజుల ఇంటింటి ప్రచార కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతోంది. ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేరుగా వివరించడంతో పాటు, వారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకునే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ పిలుపు మేరకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నాయి. రాష్ట్రంలోని గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన విజయాలను వివరిస్తున్నారు. ఈ మహా ప్రజా కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, లక్షలాది మంది కార్యకర్తలు చురుకుగా పాల్గొంటున్నారు. ప్రజలతో నేరుగా మమేకమవుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్నారు. అంతేకాకుండా, ప్రభుత్వ పథకాల అమలుపై ప్రజల అభిప్రాయాలను సేకరిస్తూ, స్థానికంగా ఉన్న సమస్యలు, అవసరాలు, సూచనలను కూడా తెలుసుకుంటున్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే వేదికగా ఈ కార్యక్రమం ఉపయోగపడుతోంది. రాష్ట్రవ్యాప్తంగా విస్తృతస్థాయిలో కొనసాగుతున్న ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి చేరవేయడంతో పాటు, ప్రభుత్వం -ప్రజల మధ్య మరింత బలమైన అనుబంధాన్ని ఏర్పరచాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నారు.

# రాజకీయ ప్రత్యర్థులు కావాలనే తప్పుడు ప్రచారం..

● అసత్య ఆరోపణలను ఖండించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్



**గుడివాడ,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న అసత్య ప్రచారం, తప్పుడు ఆరోపణలను ఖండిస్తూ గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్ స్పందించారు. ఉదయం స్థానిక టీడీపీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి మంగళవారం చాట్రగడ్డ రవికుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. అసలు వాస్తవాలను ప్రజలకు, పార్టీ శ్రేణులకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే మీడియా ముందుకు వచ్చినట్లు చెప్పారు. తనపై వచ్చిన ఆరోపణలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని పోలీసులను కోరారు. ఆరోపణలు నిజమని తేలితే మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవితో పాటు పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేసేందుకు సిద్ధమని ప్రకటించారు. రాజకీయ ప్రత్యర్థులు కావాలనే తనపై తప్పుడు ఆరోపణలు చేయిస్తున్నారని ఆరోపించారు. ఈ నెల 17న తాను నివసిస్తున్న నందివాడ గ్రామంలో ఏఎన్ఎంగా పనిచేస్తున్న వకుళ, ఆమె తండ్రి రాజేష్ తనపై పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసిన విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. తనపై వచ్చిన ఆరోపణలతో తీవ్రంగా బాధపడుతున్నానని రవికుమార్ తెలిపారు. ఆరోపణలపై పూర్తిస్థాయిలో, నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని పోలీసు అధికారులను కోరారు. తన తప్పు ఉన్నట్లు తేలితే చట్టప్రకారం ఎలాంటి చర్యలైనా తీసుకోవచ్చని స్పష్టం చేశారు. నిజంగా తన తప్పు ఉన్నట్లు విచారణలో తేలితే మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసేందుకు సిద్ధమని రవికుమార్ ప్రకటించారు. అనంతరం వాస్తవాలు నిగ్గు తేల్చాలని గుడివాడ డీఎస్పీ శ్రీనివాస్ కు నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మీడియా సమావేశంలో గుడివాడ, రూరల్, నందివాడ మండలాల టిడిపి అధ్యక్షులు పంద్రాజు సాంబయ్య, వాసే మురళి, దానేటి సన్యాసిరావు, కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, టిడిపి నాయకులు బొంబాయి శ్రీను, సింగాల రాధాకృష్ణ, రెడ్డి షణ్ముఖ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యంకు స్టేడియం కమిటీ అభినందనలు



**గుడివాడ,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వం నుంచి ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యంను ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ప్రతినిధులు అభినందించారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, మాజీ కౌన్సిలర్ వసంతవాడ దుర్గారావు, క్వాలిటీ ఫీడ్స్ డైరెక్టర్ కోగంటి ఆంజనేయులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గుడివాడ డివిజన్ పరిధిలో ప్రజలు, రైతుల సమస్యల పరిష్కారానికి ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యం సత్వరం స్పందిస్తూ విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా ఎన్టీఆర్ స్టేడియం కమిటీ కార్యదర్శిగా స్టేడియం అభివృద్ధితో పాటు క్రీడల అభివృద్ధికి ఆయన అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. మధ్యతరగతి వర్గాల నుంచి సామాన్య ప్రజల వరకు ఎవరైనా ఆర్డీవో కార్యాలయానికి వచ్చినప్పుడు వారి సమస్యను అర్థం చేసుకుని శాఖాపరంగా సంపూర్ణ సహకారం అందిస్తున్నారని అన్నారు. మంచి వ్యక్తిత్వం, సమర్థత కలిగిన అధికారికి ప్రభుత్వం నుంచి సేవా పురస్కారం లభించడం ఆయన పనితీరుకు దక్కిన గుర్తింపుగా భావిస్తున్నామని తెలిపారు. గుడివాడ డివిజన్ ప్రజలకు ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యం మరిన్ని రోజులు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత కీలకం - 2 టౌన్ సీఐ హనీష్

● డ్రైవర్లు, కండక్టర్లకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాల నివారణపై గుడివాడ ఆర్టీసీ డిపోలో అవగాహన కార్యక్రమం



**గుడివాడ,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత కీలకమని గుడివాడ టూ టౌన్ సీఐ హనీష్ అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపో గ్యారేజీలో డ్రైవర్లు, కండక్టర్లకు రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు సురక్షితమైన, ప్రమాద రహిత ప్రయాణాన్ని అందించేందుకు డ్రైవర్లు, కండక్టర్లు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనతో జరిగే అనర్థాలపై డ్రైవర్లు, కండక్టర్లకు అవగాహన కల్పించారు. డ్రైవింగ్ సమయంలో వేగ నియంత్రణ పాటించాలని, మొబైల్ ఫోన్ వినియోగించకూడదని, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సీఐ హనీష్ సూచించారు. ప్రయాణికుల భద్రతే ప్రధాన లక్ష్యంగా డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆర్టీసీ ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించడంలో కండక్టర్ల పాత్ర కూడా కీలకమని చెప్పారు. బస్సులో ప్రయాణికుల భద్రత, రహదారిపై పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ డ్రైవర్‌తో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డ్రైవర్, కండక్టర్ సమన్వయంతో విధులు నిర్వహిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సీఐ హనీష్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించి ప్రమాద రహిత ప్రయాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ, ఆర్టీసీ అధికారులు, డ్రైవర్లు మరియు కండక్టర్లు, గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో కఠారి పుట్టినరోజు వేడుకలు



**గుడివాడ,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ నాయకులు కఠారి రామ్ కుమార్ పుట్టినరోజు కార్యక్రమం రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుడివాడ మున్సిపల్ మాజీ ప్రతిపక్ష నాయకులు లింగం ప్రసాద్ విచ్చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి బర్తడే కేక్ కటింగ్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ ఎంటర్ప్రైజెస్ ప్రోప్రైటర్ పల్లపోతు వెంకట నాగబాబు, నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, గుడివాడ నియోజకవర్గ టైలరింగ్ అసోసియేషన్ అధ్యక్షులు లంకపల్లి లాజరు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గొరిపర్తి సుబ్బారావు, నాయకులు గొరిపర్తి సతీష్ కుమార్, కఠారి శేషుబాబు, జాజుల తాతారావు, ఫేమస్ టైలర్ బత్తుల ప్రసాద్, అత్తులూరి బాలాజీ, రామకృష్ణ, తలకొండ సత్యనారాయణ, కొల్లిపర చైతన్య, ప్రముఖ న్యాయవాది పులిపాక వెంకటరాజు, కలిపిండి సతీష్ కుమార్, తమ్మిరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పలమ్మ తల్లి ఎల్లమ్మ అమ్మ వార్ల కొలువు లో పాల్గొన్న జనసేన నేత సామినేని...



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** జగ్గయ్యపేట నియోజకవర్గం లోని పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన యల మందల శ్రీనివాసరావు స్వగృహంలో ఏర్పాటు చేసుకున్న ఉప్పలమ్మ తల్లి ఎల్లమ్మ అమ్మవార్ల కొలువు కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు సామినేని ఉదయ భాను పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# టీడీపీ సేవలో 90ఏళ్ల నిత్య యవ్వనుడు పరంధామయ్య...

● టీడీపీ కార్యకర్తలకు పరంధామయ్య ఆదర్శమన్న సీఎం చంద్రబాబు... ● బాబును గుడ్లవల్లేరుకు అన్నా క్యాంటిన్‌ను కోరిన పరంధామయ్య... ● కలెక్టరేట్‌లో అన్నా క్యాంటిన్ ఫైల్, స్థల సేకరణ సంసిద్ధం...

● సీఎం రిలీఫ్ ఫండ్, అన్నా క్యాంటిన్‌కు పరంధామయ్య రూ.లక్ష విరాళం...



**గుడ్లవల్లేరు,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** సొంత లాభం కొంత మానుకుని పొరుగువాడికి సాయపడవోయ్ అన్న ఆర్యోక్తిని నిజం చేస్తున్నారు...గుడ్లవల్లేరుకు చెందిన ఈ టీడీపీ సీనియర్ నాయకుడు, విశ్రాంత ఉపాధ్యాయుడు సూరపనేని పరంధాయ్య. టీడీపీ కార్యకర్తలకే గాక ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రుల సమావేశంలో సైతం ఆ 90ఏళ్ల పరంధామయ్య నిత్యం పార్టీ కోసం చేస్తున్న పనితీరును ఆదర్శంగా చూపించారు సీఎం చంద్రబాబు. దీనితో టీడీపీ కార్యకర్తలకు పరంధామయ్య మాస్టారు హాట్ టాపిక్‌గా మారారు. ఇటీవల గుడివాడలో జరిగిన పార్టీ సమావేశంలో ఎన్నాళ్ల నుంచో నిర్వీరామంగా పార్టీ కోసం పని చేస్తున్నారు...మీకేం కావాలో కోరుకోమని పరంధామయ్యను సీఎం బాబు వరమిచ్చారు. తనకు ఏమీ వద్దని...తనకే పదిమంది పేదలను పోషించే శక్తి ఉందన్న నిస్వార్థపరుడు సూరపనేని. కాని పేదలకు తమ గుడ్లవల్లేరుకు మాత్రం అన్నా క్యాంటిన్ అవసరత ఉందని పరంధామయ్య కోరారు. తన కోసం అడగమంటే...పేదల కొరకు కోరిన పరంధామయ్య కోర్కెను బాబు తీర్చారు. వెంటనే అన్నా క్యాంటిన్‌ను గుడ్లవల్లేరుకు ఇవ్వాలని ఫైల్‌పై ఆయన సంతకం చేసి కలెక్టర్‌కు అప్పగించారు. ఈ క్యాంటిన్ నిర్మాణానికి సంబంధించిన స్థల సేకరణ కూడా చేశారు. గుడ్లవల్లేరు మండల పరిషత్ పాఠశాల -- 1 ప్రాంగణంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కొసరాజు బాపయ్యచౌదరి, ఎస్ఈఆర్ఎమ్ విద్యా సంస్థల చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షులు పోలవరపు వెంకట్రావు, ఏఎంసీ చైర్మన్ పొట్లూరి రవికుమార్ ఈ క్యాంటిన్‌కు స్థలాన్ని కూడా కేటాయించారు.

**పరంధామయ్యకు ఎమ్మెల్యే వెనిగండ్ల కితాబు...**

సీఎం చంద్రబాబు వద్ద ఒక మంచి పార్టీ కార్యకర్తగా ఆదర్శనీయంగా నిలిచినందుకు పరంధామయ్యకు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కితాబును ఇచ్చారు. సీఎం చంద్రబాబు పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో పాల్గొన్నపుడు అద్భుతంగా పార్టీ గూర్చి మాట్లాడినందుకు పరందామయ్యను ఎమ్మెల్యే రాము మెచ్చుకున్నారు. తన సొంతం కోసం సీఎం బాబు వద్ద కోరుకోకుండా పేదల ఆకలిని తీర్చేందుకు అన్నా క్యాంటిన్ మంజూరు చేయాలని కోరిన పరంధామయ్య చరిత్రలో ఉండిపోతారన్నారు. తనతో పాటు ఆయన భార్య సీఎం రిలీఫ్ ఫండ్‌తో పాటు అన్నా క్యాంటిన్ నిర్వహణకు లక్ష రూపాయిలు సహాయం చేయటం హర్షణీయమని చెప్పారు. చంద్రబాబు వెంటనే గుడ్లవల్లేరుకు అన్నా క్యాంటిన్ మంజూరు చేస్తున్నాని పరంధామయ్య వల్లనే ప్రకటించారని తెలిపారు. ప్రతి ఆదివారం ఉదయం సీఎం చంద్రబాబు పార్టీ ముఖ్యనాయకులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలతో నిర్వ హించిన కాన్ఫరెన్స్ గ్రూప్ కాల్లో సైతం గుడివాడలో సూరపనేని పరందామయ్య మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారని పేర్కొన్నారు. సూరపనేని నిస్వార్థంగా ఆయన కోసం కాకుండా సేవ కోసం అంకితమైన విధానాన్ని ప్రశంసిస్తూ ప్రస్తావించారని ఎమ్మెల్యే రాము తెలియజేశారు.

# ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న డిఎల్‌పిఓ సంపత్ కుమారికి అభినందనలు..



**గుడివాడ,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం నుంచి ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న గుడివాడ డివిజనల్ పంచాయతీ అధికారిణి సంపత్ కుమారిని గుడివాడ ఎంపీడీవో జి. శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు వి. హరికృష్ణ అభినందించారు. ప్రభుత్వ సేవల్లో సంపత్ కుమారి అందించిన విశిష్ట సేవలను గుర్తించి ఉత్తమ సేవా పురస్కారం అందజేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రూరల్ మండలం పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ డాక్టర్ల సమ్మెకు సిపిఎం మద్దతు

–ప్రభుత్వం స్పందించాలని డిమాండ్

**కాకినాడ,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ డాక్టర్లు నిర్వహిస్తున్న సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. మంగళవారం ఉదయం కాకినాడ రంగరాయ వైద్య కళాశాల పిజి హాస్టల్ ప్రాంగణంలో జూనియర్ డాక్టర్ల సమ్మె శిబిరం వద్దకు సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు హాజరై మద్దతు ప్రకటించారు. సమ్మె శిబిరం నిర్వహిస్తున్న జూనియర్ డాక్టర్ల తో మాట్లాడగా రాష్ట్ర ప్రభుత్వం తమ స్టైఫండ్ పెంచాలని కోరుతున్నట్లు చెప్పారని, ప్రభుత్వం తరుపున ఇచ్చే హామీ రాతపూర్వకంగా ఉండాలని తాము కోరుతున్నట్లు తెలిపారన్నారు. జిజిహెచ్ లో వైద్య సేవల్లో కీలక పాత్ర పోషించే జూనియర్ డాక్టర్ల సమ్మె వల్ల రోగులు పడుతున్న ఇబ్బందులు ప్రభుత్వ పెద్దలు గమనించాలని వీరబాబు ఒక ప్రకటన లో సూచించారు. అత్యవసర సేవలపై కూడా జూనియర్ వైద్యుల సమ్మె ప్రభావం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి జూనియర్ డాక్టర్ల సమ్మె డిమాండ్స్ పరిష్కారం చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తోందన్నారు.

# ఉపాధి వేతనాలు 91 కోట్లు చెల్లింపులు

–ఇది పవన్ కళ్యాణ్ ఘనతే



**పెడన,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** ఉపాధి కల్పన వేతనాల చెల్లింపుల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రగామి గా నిలవడం హర్షనీయం అని జనసేన పెడన నియోజకవర్గం నాయకుడు లింగం నాగేశ్వరావు అన్నారు. ఆయన వార్తప్రభ ప్రతినిధి తో మంగళవారం మాట్లాడుతూ వి బి రాంజీ పథకం అమలులో జూన్ నుంచి ఈ చెల్లింపులు జరిగాయన్నారు. కేంద్ర ప్రభుత్వంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఉన్న సత్సంబందాల వల్ల ఇది సాధ్యమైనదన్నారు. ఈ మే-రకు నివేదించిన కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ వివరాలు ప్రకటించిందన్నారు. వీబీ జిరామ్ జీ అమలులో దేశంలోనే మొదటి స్థానంలో ఆంధ్రప్రదేశ్ నిలిచిందన్నారు ఉపాధి కల్పన వేతనాల చెల్లింపుల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానం సాధించడం పవన్ పరిపాలనా దక్షతకు నిదర్శనమని నాగేశ్వరావు ప్రశంశించారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

–చిన్నారుల చదువు, పోషణపై కలెక్టర్ ఆరా..







**మైలవరం(మొరుసుమిల్లి),ఆగష్టు 18 (వార్తాప్రభ) :** మైలవరం మండలం మొరుసుమిల్లి గ్రామంలోని 3వ అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అందుతున్న సేవలు, పూర్వ ప్రాథమిక విద్యాబోధన, పోషకాహారం, మౌలిక సదుపాయా లను పరిశీలించారు.చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించారు.వారి పేర్లు,చదువుతున్న విషయాలు, అంగన్‌వాడీ కేంద్రంలో నేర్చుకుంటు న్న అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. వివిధ అంశాలపై చిన్నారుల ప్రతిస్పందనలను పరిశీలించారు.చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడంతో పాటు, వారి శారీరక, మానసిక వికాసానికి అవసరమైన విద్యా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూపర్వైజర్ ని సూచించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ, పూర్వ ప్రాథమిక విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలు అర్హులైన ప్రతి చిన్నారికి పూర్తిస్థాయిలో అందేలా చూడాలని ఆదేశించారు. కేంద్ర పరిసరాల్లో ఆహ్లాదకరమైన, సురక్షితమైన వాతావరణానికి ప్రాధాన్యమివ్వాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కలెక్టర్ వెంట పుల్లూరు సెక్టార్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి గ్రామ టీడీపీ నాయకులు ఉన్నారు.

# వైసిపి వ్యాఖ్యలు మానసికంగా కుంగ దీస్తున్నాయి



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం కు చెందిన ఈ మహిళా అభ్యర్థి స్కూల్ అసిస్టెంట్ ( ఇంగ్లీష్ ) భాగంలో ఎంపి కయి చందర్లపాడు మండలం లో పోస్టింగ్ పొందినట్లు తెలిపారు. 2018 లో రాసిన మొదటి ప్రయత్నం లో తక్కువ పోస్టులు వల్ల కొద్దిపాటి తేడాతో ఉద్యోగం మీస్ అయినది. అయినా నిరాశపడకుండా ప్రిపరేషన్ కొనసాగించానని తెలిపారు. పెళ్లి అయి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నపటికీ ఇంటి పనులు చేసుకుంటూ పిల్లల ను చూసుకుంటూ ఎంతో కష్ట పడి చదివి ఈ పోస్టు సాధించినట్లు వివరించారు. అయితే తమ కష్టాన్ని మరియు ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేలా కొందరు చేస్తున్న చౌక బారు వ్యాఖ్యలు తమను మానసికంగా ఎంతో కుంగ దిస్తునాయని ఆ వాక్యాలను వైసిపి వారు వెంటనే వెన్నక్కి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# టుబాకో ఫ్రీ జోన్ శ్రీ సిద్ధార్థ ఎడ్యుకేషనల్ ఇనిస్ట్యూషన్స్





**విస్సన్నపేట,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** భారత ప్రభుత్వం ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నేషనల్ టుబాకో కంట్రోల్ ప్రోగ్రాం ద్వారా తీసుకువచ్చిన నిబంధనతో శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థలను పొగాకు రహిత విద్యాసంస్థల లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని నిర్వాహకులు తెలియజేశారు. విద్యాసంస్థల ప్రాంగణంలో టుబాకో ఫ్రీ ఏరియా బోర్డు పెట్టడం జరిగిందని గేటు దగ్గర టుబాకో ఫ్రీ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందని సిగరెట్ పీకలు గుట్కా ప్యాకెట్లు వేయటం వంటి విషయాలలో నిషేధించామని పొగాకు వినియోగం వలన వచ్చే హాని గురించి అవగాహన కల్పిస్తున్నామని స్కూల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ లో టుబాకో పాలసీ నడుస్తోందని పరిసర ప్రాంతాలలో అమ్మకాలు జరగకుండా చర్యలు తీసుకుని టుబాకో ఫ్రీ జోన్ గా ప్రకటించామని చెప్పారు.

# బాలికల పాఠశాలకు కంప్యూటర్ కోసం 25,000 అందజేసిన దాత గుడిపూడి శ్రీలక్ష్మి......



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదువుకొని అభివృద్ధి పదంలోకి రావాలని విద్యావేత్త గుడిపూడి శ్రీలక్ష్మి అన్నారు. సోమవారం నాడు పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులతో పాటు పాఠశాలకు అవసరమైన కంప్యూటర్ కొనుగోలుకు ఇరవై ఐదు వేల రూపాయల నగదును వారు ప్రధానోపాధ్యాయులు నక్కా బాబురావుకు అందజేశారు. శ్రీలక్ష్మి తండ్రిగారైన మల్నీడి వీరా రావు ఉపాధ్యాయ వృత్తి నిర్వహించారు. అప్పటినుండి పెనుగంచిప్రోలు పాఠశాలల్లో ప్రతిభ చూపన విద్యార్థులకు ప్రతిభా ప్రోత్సాహకాలు ఇవ్వటం వారికి పరిపాటి. పదవ తరగతి పరీక్షల్లో ప్రథమ స్థానం సాధించిన చాకిరి మనీషను శ్రీ లక్ష్మీ అభినందించారు. ఇదే సందర్భంగా గ్రామ పెద్దలు మహమ్మద్ అజాద్ మరో ఐదువేల రూపాయలను మనీషకు అందజేశారు. లింగగూడెం గ్రామానికి చెందిన భీమవరపు కృప్పయ్య మరో వెయ్యి రూపాయలను ప్రధానోపాధ్యాయులు బాబురావు చేతుల మీదుగా మనీషకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలు గుడిపూడి శ్రీ లక్ష్మీ శ్రీనివాస దంపతులను పాఠశాల విద్యా కుటుంబం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు వేగినేటి వెంకటరమణ, ముక్కా సత్యనారాయణ, బండి రాఘవరావు, నల్లూరి పద్మ, ప్రమీల, స్వర్ణలత, జి శ్రీనివాసరావు, శ్రీదేవి, త్రివేణి, వాణి తదితరులు పాల్గొన్నారు.

# ఆరుతడి పంటలకు ప్రాధాన్య ఇవ్వండి

● పీఎండీఎస్ విధానంతో పంటలకు స్థిరత్వం ● ఎల్‌నినో పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోండి

● ప్రకృతి వ్యవసాయం అన్నదాతలకు వరం ● పొలం పిలుస్తోంది కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ





**మైలవరం(మొరుసుమిల్లి),ఆగష్టు 18 (వార్తాప్రభ) :** ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ సూచించారు.ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో ముందస్తు ప్రణాళికతో పంటల సాగు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. మైలవరం మండలం, మొరుసుమిల్లిలో మంగళవారం జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. ప్రస్తుతం సాగుచేస్తున్న పంటలు, ఆ పంటల సాగుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు ఎల్‌నినో పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రణాళికను వివరించారు. ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పుల కారణంగా పంటలకు నష్టం వాటిల్లినప్పుడు రైతులకు ఆర్థిక రక్షణ కల్పించడంలో పంటల బీమా ఎంతో కీలకమని తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటలకు ప్రాధాన్యతనిస్తూ, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థ వంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. పీఎండీఎస్ పంటల సాగు ద్వారా నేలలో ఉష్ణోగ్రత తగ్గి, తేమ ఎక్కువ కాలం నిల్వ ఉండి పంటల స్థిరత్వం పెరుగుతుందన్నారు. అధిక ఆదాయాన్నిచ్చే ఉద్యాన పంటల సాగుతో పాటు పశు పోషణపైనా దృష్టిసారించాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రకృతి వ్యవసాయం అన్నదాతలకు వరమని, రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గిస్తూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు నేల సారాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.ప్రకృతి వ్యవసాయంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించి, రైతులను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్న ట్లు పేర్కొన్నారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వాతావరణ మార్పుల నేపథ్యంలో రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు అందించడం జరుగుతోందని,వీటిని రైతులు సద్వినియోగం చేసుకుని, సమర్థవంతమైన పంటల సాగు విధానాల ను అవలంబించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి పీఎండీఎస్ పంటల క్షేత్రాన్ని సందర్శించారు. కార్యక్రమంలో రైతులతో పాటు జిల్లా వ్యవసాయ అధికారి సిహెచ్.తిరుమలదేవి మైలవరం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి కె.సంధ్యారాణి, పీఏసిఎస్ చైర్మన్ కె.సత్యనారాయణ, గ్రామ నాయకులు మోతళ్ళ వెంకట సుబ్బారావ, చల్లా సుబ్బారావు,వివిఏ లు పాల్గొన్నారు.

# విశాఖ ఎయిర్‌పోర్టు కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపండి

– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య



**విజయవాడ, ఆగష్టు 18 (వార్తాప్రభ) :** భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభంతో విశాఖ ఎయిర్‌పోర్టు కార్మికులు ఉపాధి కోల్పోయి వీధినపడ్డారని, విశాఖ ఎయిర్‌పోర్టు కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈశ్వరయ్య నేడొక ప్రకటన విడుదల చేశారు. వేల కోట్ల రూపాయలు వెచ్చించి వైభోగంగా నిర్మించిన భోగాపురం ఎయిర్‌పోర్టులో వాణిజ్య, పౌర విమాన సేవల ప్రారంభంతో పాత విశాఖ ఎయిర్‌పోర్టు మూగ బోయింది. విశాఖ ఎయిర్‌పోర్టులో పనిచేస్తున్న కార్మికులకు వేదనే మిగిలింది. పాత విశాఖపట్నం విమానాశ్రయంలో పౌర, వాణిజ్య విమాన కార్యకలాపాలు 2026 ఆగస్టు 17 నుండి అర్ధాంతరంగా నిలిపివేశారు. షెడ్యూల్ చేయబడిన అన్ని దేశీయ మరియు అంతర్జాతీయ ప్రయాణీకుల సేవలు అధికారికంగా భోగాపురంలో ఉన్న కొత్త అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి తరలించారు. ఈ నేపథ్యంలో విశాఖ విమానాశ్రయంలో పనిచేస్తున్న పలు విభాగాలలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్, హౌస్‌కీపింగ్, సహాయక సిబ్బంది జీవనోపాధి కోల్పోయారు. వీరికి గత 15 రోజులుగా జీతాలు కూడా చెల్లించలేదని తెలుస్తోంది. 1980 నుండి విశాఖపట్నం విమానాశ్రయంలో పలు విభాగాలలో అవుట్సోర్సింగ్, కాంట్రాక్టు వర్కర్లు, దినసరి కార్మికులు, గ్రౌండ్ హ్యాండ్లింగ్ సిబ్బంది, ట్రాలీ బాయ్స్, పారిశుధ్య కార్మికులు, ప్రీపెయిడ్ క్యాబ్ డ్రైవర్లుగా పనిచేస్తున్న వారు దాదాపు 700 మంది ఉన్నారు. వీరికి ప్రత్యామ్నాయం చూపకుండా, కనీసం జీతాల బకాయిలు చెల్లించకుండా అర్ధాంతరంగా విధుల నుండి తొలగించడంతో వారి కుటుంబ జీవనం భారమై ఆందోళన చెందుతున్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టులో పార్కింగ్ ఫీజులు భారీగా వసూలు చేస్తుండడంతో వాహనదారులు బెంబేలెత్తి పోతున్నారు. పలువురు టాక్సీ డ్రైవర్లు, పార్కింగ్ సిబ్బంది మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంటున్నది. విశాఖ ఎయిర్‌పోర్టులో తొలగించిన అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు సిబ్బంది, కార్మికులకు బకాయిపడిన జీతాలు వెంటనే చెల్లించాలి. ఉపాధి కోల్పోయిన వారందరికీ తగిన పరిహారం ఇవ్వాలి. నూతనంగా పౌరవిమాన సేవలు ప్రారంభించిన భోగాపురం విమానాశ్రయంలో వారందరికీ ఉపాధి అవకాశాలు కల్పించి, ఆదుకోవాలని,భోగాపురం ఎయిర్‌పోర్టులో పార్కింగ్ ఫీజులను తగ్గించేందుకు తగు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు సి.పి.ఐ. కార్యదర్శి ఈశ్వరయ్య ఆ ప్రకటనలో తెలిపారు.

# శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఘన నివాళులు అర్పించిన బి.సి.నేత బేరి





**హైదరాబాద్,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా బిసి కులాల ఐక్యవేదిక అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా భేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ పూర్వపు వరంగల్ జిల్లా, ప్రస్తుత జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం, ఖిలాషాపూర్ గ్రామంలో జన్మించాడన్నారు. తండ్రి పేరు నాసగోని ధర్మన్నగౌడ్ కాగా చుట్టు పక్కల గ్రామస్తులు గౌరవంతో ధర్మన్నదొర అనేవారన్నారు. తండ్రి చిన్నతనంలోనే చనిపోయారనీ, సర్వమ్మ అతడి తల్లి అని, అందరు అతన్ని పాపన్న గౌడ్ ను పాపన్న దొర అన్ని పిలిచేవారన్నారు పాపన్న ఎల్లమ్మకు పరమ భక్తుడని, అతను శివున్ని కూడా ఆరాధించేవాడన్నారు. తల్లి కోరిక మేరకు గౌడ వృత్తిని స్వీకరించాడన్నారు. పాపన్న గౌడ్ మొట్టమొదటి బహుజన వీరుడు బహుజన చక్రవర్తి బహుజన నాయకుడు అయినా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పిలిచారని, హైదరాబాద్ తురుష్కుల ఆగడాలను అరికట్టిన మొదటి వీరుడన్నారు. చిన్నచిన్నగా సామ్రాజ్యాన్ని విస్తరించుకొని గెరిల్లా సైన్యాన్ని ఏర్పరచుకొని మొగులూరు పాలనకు తెలంగాణలో ముస్లిం పాలనకు ఎదురు వెళ్లిన దీరోధాతుడు మన సర్వాయి పాపన్న అని అన్నారు. ఒక్కొక్క ప్రాంతాన్ని ఆక్రమిస్తూ విజయదుర్గాలను నిర్మించాడన్నారు. పాపన్న చత్రపతి శివాజీ మహారాజ్ సమకాలికుడు అని అన్నారు. మొదటి బహుజన చక్రవర్తి అని అన్నారు. బహుజనుల కోసం ఆయన పోరాడిన తీరు ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ చారి, భాను ప్రకాష్ చారి, శ్రవణ్ చారి, సిరిపురం హరికృష్ణ చారి, కృష్ణ గౌడ్, అశోక్ ముదిరాజ్, కిరణ్ పద్మశాలి, రజక సంఘం కిరణ్, నాయి బ్రాహ్మణ సంఘం సాయిలు, వడ్డెర సంఘం కిరణ్, మేదరి మహేంద్ర సంఘం సుమన్, మరియు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు

# ఏపీ ఎయిమ్స్ యాప్‌తో పారదర్శక సేవలు

● జిల్లా వ్యాప్తంగా తగినంత ఎరువుల నిల్వలు ● ఎరువుల సరఫరా వ్యవస్థపై నిరంతర పర్యవేక్షణ

● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**మైలవరం(మొరుసుమిల్లి),ఆగష్టు 18 (వార్తాప్రభ) :** రైతులకు ఎరువుల సరఫరాలో పారదర్శకత,సమర్థత పెంపొందిం చేందుకు ఏపీ ఎయిమ్స్ యాప్ దోహదం చేస్తోందని,జిల్లాలో రైతులకు ఎరువుల కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమై న మేరకు నిల్వలు అందుబాటులో ఉంచినట్లు జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ తెలిపారు.మైలవరం మండలం, మొరుసుమిల్లి గ్రామంలోని పీఏసీఎస్ ఎరువుల సరఫరా కేంద్రాన్ని కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం తనిఖీ చేశారు.ఎరువుల కేంద్రంలో అందుబాటులో ఉన్న వివిధ రకాల ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఇప్పటివరకు జరిగిన సరఫరాకు సంబంధించి రికార్డులను పరిశీలించా రు. ఏపీ ఎయిమ్స్ యాప్‌పై రైతుల నుంచి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా పీఏసీఎస్‌ల వద్ద 2,532 మెట్రిక్ టన్నులు, ప్రైవేటు ఎరువుల విక్రేతల వద్ద 4,148 మెట్రిక్ టన్నులు ఉన్నట్లు తెలిపారు.డీఏపీని చూస్తే పీఏసీఎస్‌ల వద్ద 591 మెట్రిక్ టన్నులు, ప్రైవేటు ఎరువుల విక్రేతల వద్ద 586 మెట్రిక్ టన్నులు ఉన్నట్లు వెల్లడించారు.ఎరువుల విక్రయాలకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు లేదా సమస్యలు ఉంటే కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్ 9154970454 ను సంప్రదించవచ్చని సూచించారు.రైతుల ప్రయోజ నాలే లక్ష్యంగా ఎరువుల సరఫరా వ్యవస్థను పారదర్శకంగా,సమర్థవంతంగా నిర్వహించేందు కు కృషిచేస్తున్నామని.. వ్యవసాయ సీజన్ పూర్తయ్యే వరకు ఎరువుల నిల్వలు, సరఫరా, పంపిణీపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

# నషా ముక్త్ భారత్ పై అవగాహన




**కాకినాడ,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** స్థానిక సీబీఎం కళాశాలలో నషా ముక్త్ భారత్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంరక్షణ అధికారి జాగరపు విజయ మాదకద్రవ్యాలు, మద్యం తదితర వ్యసనాలకు బానిస కావడం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు కుటుంబ సంబంధాలు తింటాయన్నారు. సామాజిక సమస్యలు, విద్య, భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడటం వంటి పరిణామాలు చోటుచేసుకుంటాయని తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. సోషల్ వర్కర్ ఎస్. చిన్నబాబు మాట్లాడుతూ, బాలల హక్కుల పరిరక్షణ, బాలల సంక్షేమం కోసం ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు, పిల్లలకు అందుబాటులో ఉన్న వివిధ సేవలు, చట్టపరమైన రక్షణలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్యానెల్ అడ్వకేట్ సునీల్ కాంత్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించిన చట్టాలు, వాటి అమలు విధానం, మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాకు పాల్పడినప్పుడు ఎదురయ్యే చట్టపరమైన పరిణామాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు ఏసుబాబు, బషీర్, వసంతకుమారి, కళ్యాణి, పారా లీగల్ వాలంటీర్లు మల్లికార్జున్, అబ్దుల్ ఎస్. రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ క్రాంతిరేఖ, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జోగి రమేష్ ముందస్తు బెయిల్‌పై తీర్పు వాయిదా

**విజయవాడ లీగల్,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** జోగి రమేష్ కుటుంబం తనపై అదనపు వరకట్నం, చీటింగ్, హత్యాయత్నానికి పాల్పడ్డారంటూ ఆయన కోడలు మేఘన ఇబ్రహీంపట్నం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుచేసిన విషయం విదితమే. ఈ కేసులో జోగి రమేష్, జోగి రాము, సోదరి రమా సహా 11 మంది కుటుంబ సభ్యులను నిందితులుగా చేర్చుతూ పోలీసులు హత్యాయత్నం, గృహహింస, వరకట్న నిరోధక చట్టంలోని వివిధ సెక్షన్ల క్రింద కేసు నమోదుచేశారు. దీనిపై తమను అరెస్టు నుండి రక్షణ కోరుతూ జోగి రమేష్ కుటుంబం తరపున సీనియర్ న్యాయవాదులు చోడిశెట్టి మన్మ ధరావు, ఆదాంకుమార్ విజయవాడలోని మహిళా సెషన్స్ కోర్టులో పిటీషన్లు దాఖలు చేశారు. దీనిపై మంగళవారం ప్రాసిక్యూషన్ తరపున న్యాయవాది కిలారు బెనర్జీ వాదనలు వినిపిస్తూ, జోగి రమేష్‌పై యిప్పటివరకు 60కి పైగా క్రిమినల్ కేసులు ఉన్నాయని, ఐపిసి సెక్షన్ 353 క్రింద అధికారులను విధి నిర్వహణలో బెదిరించినట్లు తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయని న్యాయమూర్తికి తెలిపారు. అలాగే ఐపిసి సెక్షన్ 307 క్రింద మేఘనను హత్యచేసేందుకు ప్రయత్నించారని పేర్కొన్నారు. సెక్షన్ 420 క్రింద మేఘనను చీటింగ్ చేసి ఉద్దేశ్యపూర్వకంగా మతం మార్చేందుకు ప్రయత్నించారని, సెక్షన్ 498ఎ క్రింద అదనపు వరకట్నం, కారు కావాలని ఆమెను ఇబ్బందులకు గురిచేశారని అన్నారు. డిఫెన్స్ తరపున న్యాయవాది చోడిశెట్టి మన్మథరావు వాదనలు వినిపిస్తూ జోగి రమేష్‌పై కక్షపూరితంగా పెట్టిన కేసులే గానీ, ఏ కేసులోను శిక్ష విధింపబడలేదన్నారు. ఈ కేసులో మేఘనను హత్యాయత్నానికి పాల్పడ్డారన్నది కేవలం అభియోగం మాత్రమేనని ఇందులో సరైన ఆధారాలు లేవన్నారు. వరకట్న వేధింపులకు పాల్పడినట్టు కూడా ఎటువంటి ఆధారాలు లేవన్నారు. పలు కోర్టులు ఇచ్చిన తీర్పులను ఈ సందర్భంగా న్యాయమూర్తికి వివరించారు. మేఘనను మతమార్పిడి చేసేందుకు కుటుంబసభ్యులు బలవంతం చేయలేదని, ఆమెను స్వేచ్ఛగా హిందూ మతసాంప్రదాయాల ప్రకారం ఉండేందుకు వదిలేశారని, ఆమె శ్రీకాళహస్తి దేవస్థానానికి వెళ్లినట్లు ఒప్పుకున్నదని న్యాయమూర్తి దృష్టికి తెచ్చారు. యిరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి తీర్పును ఈనెల 21వ తేదీకి వాయిదా వేశారు.

# వెంటనే తొలగించకపోతే చర్యలు తప్పవు

● ఏజన్సీ నిర్లక్ష్యంపై స్వచ్ఛ ఆంధ్ర చైర్మన్ పట్టాభిరామ్ ఆగ్రహం ● గుడివాడ లో లెగసీ వేస్ట్ తొలగింపులో జాప్యం..




**గుడివాడ,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** గుడివాడ మున్సిపాల్టీ డంపింగ్ యార్డ్‌లో లెగసీ వేస్ట్ తొలగింపులో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో పట్టణ పారిశుధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ఈ వ్యవహారంలో ఏజన్సీ నిర్లక్ష్య వైఖరిపై స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు ఆయన స్థానిక మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్తో పాటు ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు.

**రోజువారీ చెత్తకూ స్థలం లేని పరిస్థితి..** డంపింగ్ యార్డ్‌లో పాత చెత్త అలాగే ఉండిపోవడంతో ప్రతిరోజూ వచ్చే కొత్త చెత్తను ఎక్కడ డంప్ చేయాలనే సమస్య మున్సిపాల్టీకి పెద్ద సవాల్‌గా మారిందని అధికారులు చైర్మన్‌కు వివరించారు. లెగసీ వేస్ట్ తొలగించే బాధ్యత తీసుకున్న ఏజన్సీ పనులు నత్తనడకన సాగిస్తుండటమే దీనికి కారణమని తెలిపారు. దీనిపై స్పందించిన చైర్మన్ పట్టాభిరామ్, ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ఏజన్సీ తీరును తీవ్రంగా తప్పుపట్టారు. “రోజువారీ చెత్తను తరలించడంలో మున్సిపాల్టీ ఇబ్బందులు పడుతుంటే, ఏజన్సీ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదు” అని మండిపడ్డారు.

**వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశం..** లెగసీ వేస్ట్ తొలగింపును యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఏజన్సీకి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయకపోతే ఏజన్సీపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గుడివాడలో పారిశుద్ధ్యం, పరిశుభ్రతకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, అలాంటిది ఏజన్సీల నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి రాకూడదని చైర్మన్ స్పష్టం చేశారు. డంపింగ్ యార్డ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూస్తామని పట్టాభిరామ్ హామీ ఇచ్చారు

# పౌరోహిత్యాన్ని బ్రాహ్మణ కులవృత్తిగా గుర్తించాలి

● గోదావరి పుష్కరాల్లో పురోహితులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలి



**విజయవాడ,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** పౌరోహిత్యాన్ని బ్రాహ్మణ కులవృత్తిగా అధికారికంగా గుర్తించాలని ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య ప్రభుత్వాన్ని కోరింది. రాబోయే గోదావరి పుష్కరాల్లో పురోహిత సమాఖ్యకు తగిన ప్రాతినిధ్యం కల్పించి, పుష్కర సమావేశాలు, ధార్మిక కార్యక్రమాల్లో పురోహితుల సేవలను ప్రభుత్వం వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేసింది. ఈ అంశాన్ని శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రస్తావించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి సమాఖ్య తరఫున కృతజ్ఞతలు తెలిపింది. కూటమి ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ప్రకటించిన ‘దేవాలయాలు--బ్రాహ్మణ సంక్షేమం’ హామీలను రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి అమలు చేయాలని సమాఖ్య ప్రతినిధులు కోరారు. పౌరోహిత్యానికి అధికారిక గుర్తింపుతో పాటు ప్రతి పురోహితుడికి రూ.5 లక్షల ఆరోగ్య, ప్రమాద బీమా, గుర్తింపు కార్డు, ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వేద విద్యార్థు లకు స్కాలర్‌షిప్‌లు, పురోహిత పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు అందించాలని కోరారు. అర్చకుల వేతనాలను పెంచినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన నాయకులు.. వైదిక ఆగమ స్వాతంత్ర్యాన్ని క్షేత్రస్థాయిలో పూర్తిగా అమలు చేయాలని, ఆలయ ట్రస్ట్‌బోర్డుల్లో బ్రాహ్మణులకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ప్రైవేట్ ఆలయ అర్చకులకు కనీస వేతనం, ప్రతి నియోజకవర్గంలో అపరకర్మ భవనాలు, వేద విద్యకు మరింత ప్రోత్సాహం, దేవాలయాలపై దాడుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమాఖ్య వ్యవస్థాపకుడు, గౌరవ అధ్యక్షుడు యామిజాల నరసింహమూర్తి సారథ్యంలో, రాష్ట్ర అధ్యక్షుడు తెన్నేటి సునీల్ శర్మ నాయకత్వంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వారణాసి శ్రీధర్ శర్మ, రాష్ట్ర కోశాధికారి కట్టా బాలసుబ్రహ్మణ్యం, రాష్ట్ర యువజన అధ్యక్షుడు శిష్టా మణికంఠ, రాష్ట్ర యువజన కార్యదర్శి యామిజాల కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కౌశిక ప్రసాద్ పాల్గొన్నారు. ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అక్షరాలా అమలు చేసి బ్రాహ్మణ సమాజానికి భరోసా కల్పించాలని వారు కోరారు.



**బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మంత్రి మండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నందుకు గాను ముఖ్య మంత్రికి శాసన సభలో ధన్యవాదాలు తెలిపిన బీసీ ప్రజాప్రతినిధులు**

–అమరావతి, ఆగష్టు 18 (వార్తాప్రభ) :

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188